AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
గురువారం 29, మే 2025 | సంపుటి : 15 సంచిక : 210 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily




# అది ఎన్‌డిఎ నివేదిక

- మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డ కేటీఆర్
- కేసీఆర్‌కు పేరు రావడం ఇష్టం లేకే కుట్రలు
- ఎక్స్ వేదికగా కేటీఆర్ ఆరోపణలు

2 లో..



మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ–) ఇచ్చిన నివేదికను ఎన్డీయే నివేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శించారు. ఎన్ని కుట్రలు సృష్టించినా.. ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు.

# సంక్షేమ హాస్టళ్లలో పిల్లలతో వెట్టి

- శానిటేషన్ సిబ్బంది తొలగింపు
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కవిత మండిపాటు

2 లో..



కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో సంక్షేమం కొరవడిందని, పిల్లలే టాయ్‌టెల్‌ఉ శుభ్రం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఉన్న పరిస్థితిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. స్వీపింగ్, శానిటేషన్ కోసం ఒక్కో గురుకుల పాఠశాలకు ప్రతి నెల బీఆర్ఎస్ ప్రభుత్వం రూ . 40,000 కేటాయిస్తే నలుగురు తాత్కాలిక ఉద్యోగులు పనిచేసేవారని కవిత గుర్తు చేశారు.

# ముప్పయి ఏళ్ల పోరాటానికి దక్కిన గుర్తింపు

- ఉద్యమకారులకు దక్కిన గౌరవం
- మందకృష్ణ మాదిగ వెల్లడి

2 లో..



వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులందరికీ దక్కిన గౌరవం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు అని తెలిపారు. 1994లో ఉద్యమం మొదలైందని, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటమన్నారు. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయిందన్నారు. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని మందకృష్ణ మాదిగ అన్నారు.



# చదువుతోనే ఉన్నత శిఖరాలు



2 లో..

- విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బీఆర్ఎస్
- ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం
- కేసీఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు
- కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాల భర్తీ
- బీఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడికక్కడ నిలదీయండి
- ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతులు అందించిన సిఎం రేవంత్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండ పడ్డారు. తమ ఇంట్లో ఉద్యో గాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు.



# కేసీఆర్‌తో మరోమారు హరీష్ రావు భేటీ

కాళేశ్వరంపై లోతుగా చర్చించిన నేతలు

వివరాలు 2 లో..

# తెలంగాణహైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

సిఫార్సు చేసిన సుప్రీం కొలీజియం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణహైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ సింగ్ 1965, జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత



2001లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

# వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు



బిజెపి నేతలకు కిషన్ రెడ్డి క్లాస్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

:తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు– ప్రెస్ మీట్లు– పెట్టి వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇక మీదట ప్రెస్ మీట్లు– పెట్టాలంటే అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది తనతో పాటు– అందరికీ వర్తిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ నేతలు హూందాగా ప్రవర్తించాలని సూచించారు. బీజేపీ అంటే బాధ్యతగల పార్టీ అని సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ అని కీలక వ్యాఖ్యాలు చేశారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ ఆఫీస్‌ను ఆశ్రయిస్తున్నారని.. అలాంటి వారికి న్యాయం చేసేలా నేతలు పోరాటం చేయాలని సూచించారు.

# జూన్ 2న రాజీవ్ యువవికాస కార్యక్రమం



లబ్దిదారులకు మంజూరు లేఖలు అందించాలి
జాబితా మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటి సిఎం భట్టి ఆదేశం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన అన్ని జిల్లాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్దిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రులకు లబ్ధిదారుల జాబితాను సమర్పించి వారి అనుమతితో జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బుధవారం భట్టి విక్రమార్క, రాష్ట్ర బి.సి.సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువతకు 6 వేల 250 కోట్లతో స్వయం ఉపాధి కల్పించ నున్నారని భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

# అది ఎన్‌డిఎ నివేదిక

### మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డ కేటీఆర్

### కేసీఆర్‌కు పేరు రావడం ఇష్టం లేకే కుట్రలు

### ఎక్స్ వేదికగా కేటీఆర్ ఆరోపణలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) ఇచ్చిన నివేదికను ఎన్డీయే నివేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శించారు. ఎన్ని కుట్రలు సృష్టించినా.. ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు. అశాస్త్రీయ ఆరోపణలను ఎల్ అండ్ టీ ఖండించడం సంతోషమన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని, కేసీఆర్ దూరదృష్టి గల నాయకుడు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎఎస్ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ- సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ- పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు- లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీ-వల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టు-కుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనం. కేసీఆర్‌కు పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారని ఎక్స్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్-బీజేపీ.. ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ- అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ముఖ్యమంత్రితో పాటు- కాంగ్రెస్-బీజేపీల కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం' అని ఎక్స్‌లో కేటీఆర్ రాసుకొచ్చారు.

# సంక్షేమ హాస్టళ్లలో పిల్లలతో వెట్టి

### శానిటేషన్ సిబ్బంది తొలగింపు

### కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కవిత మండిపాటు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో సంక్షేమం కొరవడిందని, పిల్లలే టాయ్‌టెల్‌ఉ శుభ్రం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఉన్న పరిస్థితిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. స్వీపింగ్, శానిటేషన్ కోసం ఒక్కో గురుకుల పాఠశాలకు ప్రతి నెల బీఆర్ఎస్ ప్రభుత్వం రూ . 40,000 కేటాయిస్తే నలుగురు తాత్కాలిక ఉద్యోగులు పనిచేసేవారని కవిత గుర్తు చేశారు. వీరు టాయిలెట్లు-, తరగతి గదులు శుభ్రం చేసేవారు. గత సంవత్సరం ఆగస్టు నెల నుండి ఈ పద్ధతి కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించినందున పిల్లలే టాయిలెట్లు-, గదులు మాత్రమే కాకుండా పాఠశాల హాస్టల్ ఆవరణలోని బయటి పనులు అన్ని కూడా విద్యార్థులే రెగ్యులర్‌గా చేసుకోవాలని చెప్పారని కవిత పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా భిక్కనూరు గురుకుల పాఠశాలలోని వాచ్‌మెన్ వాటర్ ట్యాంక్ క్లీన్ చేస్తూ ప్రమాదవశాత్తు మరణించగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. రాష్ట్రంలోని 240 గురుకుల విద్యాసంస్థలలో అసిస్టెంట్ కేర్ టేకర్‌లను తొలగించి వారు చేసే వార్డెన్ పనులను పిల్లలతో చేయించాలని చెప్తున్నారు. ఇప్పటివరకు వార్డెన్లే అన్ని రకాల నిర్వహణలు చూసుకున్నా పిల్లలు కమిటీ-గా ఏర్పడి క్వాలిటీ- చెక్ చేసుకునేవారు. కానీ ఇకపై పిల్లలే వంటశాల నిర్వహణ మరియు మెస్ పనులు కూడా చేయవలసి వస్తుందన్నారు. శ్రమను గౌరవించడం నేర్పడం వేరు, విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించడం వేరు. అసలు మొత్తంగా శానిటేషన్ వర్కర్స్‌ను తొలగించి ఆ పనులు పిల్లలతో రెగ్యులర్‌గా చేయించడం నేరమని కవిత పేర్కొన్నారు. ఇక్కడ ఆడియోలో వర్షిని గారు చెప్పిన దాంట్లోనే సమాధానం ఉంది. బోర్డు తుడవడం టాయిలెట్ కడగడం ఒకటి కాదు. మేడం గారి పిల్లలు చదువుకునే చోట అందరూ వాడే టాయిలెట్లను వీరు క్లీన్ చేయగలరా. అది కూడా రెగ్యులర్‌గా. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో చదివే పిల్లలు ఏమైనా పోష్ బ్యాక్ గ్రౌండ్ నుండి వచ్చారా? వెళ్లి కూర్చోగానే టేబుల్ పైకి ఫుడ్ రాదు అనడం.. ఎందుకు ఇలాంటి పనులు చేయరు చేయాల్సిందే అని ఒక ఐఏఎస్ అనడం దుర్మార్గం. ఈ వివక్షల నుండి తప్పించడానికే కదా ఈ పిల్లలకు సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు- చేయించి చదివించేది. ఇది డిగ్నిటీ- ఆఫ్ లేబర్ నేర్పడం కాదు. కుల వివక్ష, శ్రమ దోపిడీ మాత్రమే అని కవిత అన్నారు. దీంతో పాటు- 240 మంది అసిస్టెంట్ కేర్ టేకర్‌లను తొలగించడం కూడా. గతంలో లాగానే పిల్లలు క్వాలిటీ మాత్రమే తనిఖీ చేసుకునే ఏర్పాటు- ఉండాలి. అంతే కానీ పిల్లలతో పూర్తిస్థాయి వార్డెన్, శానిటేషన్ వర్కర్స్ చేయించే పని చేయించడం కరెక్ట్ కాదు. నలుగురు శానిటేషన్ వర్కర్స్ ఒక వార్డెన్ మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ గురుకులాలలో కలిపి 1200 మంది ఉద్యోగులను తొలగించడం అన్యాయం. ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పడం మరోవైపు అత్యవసరమైన చోట వారిని తొలగించి ఆ పని భారం విద్యార్థుల మీద ఉంచడం తప్పు అని కవిత పేర్కొన్నారు. పోష్ పిల్లలు కాకపోయినా అందరూ పిల్లలు సమాజం దృష్టిలో, ప్రభుత్వం దృష్టిలో సమానమే అన్న సంకేతాలను పంపాల్సిన గురుకుల పాఠశాలలు వివక్ష కేంద్రాలుగా మారకూడదు. ఎస్సీ వర్గాల పిల్లలు ప్రధానంగా చదివే గురుకుల పాఠశాలలో ఈ నిర్ణయం మానవతావాదులు ముక్తకంఠంతో ఖండించవలసింది. కాంగ్రెస్ ప్రభుత్వ పేదల వ్యతిరేక ఆలోచన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను, తక్షణమే ఆ అధికారిని తప్పించాలి, నెలకు మెయింటెనెన్సు డబ్బులు పాఠశాలలకు ఇవ్వాలి. పిల్లలతో పనిచేయించటం ఆపివేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# ముప్పయి ఏళ్ల పోరాటానికి దక్కిన గుర్తింపు

### ఉద్యమకారులకు దక్కిన గౌరవం

### మందకృష్ణ మాదిగ వెల్లడి

హైదరాబాద్, **అక్షిత ప్రతినిధి :**

వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులందరికీ దక్కిన గౌరవం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు అని తెలిపారు. 1994లో ఉద్యమం మొదలైందని, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటమన్నారు. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయిందన్నారు. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా మందకృష్ణ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు. వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులందరికి దక్కిన గౌరవం. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయింది. 1994లో ఉద్యమం మొదలైంది, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటం. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యమ లక్ష్యం నెరవేరింది, కేంద్రం గుర్తింపు కూడా ఇచ్చింది. పద్మశ్రీ అవార్డును గౌరవంగానే కాదు బాధ్యతగా ఫీల్ అవుతున్నాం. ఇంకా పరిష్కారం కాని సమస్యల కోసం భవిష్యత్ ప్రయాణం ఉంటు-ంది. చట్టసభల్లో పరిష్కారం కావాల్సిన సమస్యలు ఉన్నాయి. రాజకీయాల్లోకి వచ్చినా కండువా మారదు. రాజకీయ చైతన్యం కోసం కూడా సిద్ధం అవుతాం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే మాదిగలకు అన్యాయం జరిగింది. ఏపీలో చంద్రబాబు నాయుడు మాదిగలకు ప్రాతినిధ్యం పెంచారు' అని మందకృష్ణ మాదిగ అన్నారు.

# చదువుతోనే ఉన్నత శిఖరాలు

### విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బీఆర్ఎస్

### ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం

### కేసీఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు

### కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో

### 55 వేల ఉద్యోగాల భర్తీ

### బీఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడికక్కడ నిలదీయండి

### ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతులు అందించిన సిఎం రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు-.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్స్‌లర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు-న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.





# శిథిలావస్థకు చేరిన ఇళ్లకు నోటీసులు





**మిర్యాలగూడ, మే 28 అక్షిత ప్రతినిధి**

:మిర్యాలగూడ పట్టణంలో శిథిలావస్థకు చేరుకుని కూలి పోయే దశలో ఇళ్లకు నోటీసులు అందజేసినట్టు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజయ్య తెలిపారు. పట్టణంలో 50 సంవత్సరాల క్రితం నిర్మించిన పురాతన కూలి పోయే దశలో ఉన్న సుమారు 25 ఇళ్లను తిరిగి గుర్తించామని ఆయన తెలిపారు. వర్షాకాలంలో కూలి పోయి ప్రాణ, ఆస్తి నష్టం జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని మిర్యాలగూడలో అలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు నోటీసులను 25కి అందజేస్తామన్నారు. వారు తమ పాత భవనాలు 15 రోజుల్లో కూల్చక పోతే తామే కలుస్తామని నోటీసులో పేర్కొన్నట్టు ఆయన తెలిపారు. ఆయన వెంట సిబ్బంది మౌలానా, సైదులు ఉన్నారు.

# కేసీఆర్‌తో మరోమారు హరీష్ రావు భేటీ

### కాళేశ్వరంపై లోతుగా చర్చించిన నేతలు

**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరం కమిషన్ నోటీసులు అందిన నేపథ్యంలో ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మూడున్నర గంటలగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 5న కమిషన్ ముందు విచారణకు హాజరు కానున్నట్లు ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేసీఆర్, ముందు జాగ్రత్తగా కమిషన్ వద్ద ఉత్పన్నమయ్యే ప్రశ్నలు, వాటికి ఇవ్వాల్సిన సమాధానాలపై హరీష్‌రావుతో సమాలోచనలు జరిపినట్లు- సమాచారం. విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న అంశాలు, ఎక్కడా లోపాలు జరిగాయన్న విషయాలపై పూర్తిగా ఆరా తీసినట్లు-, ఇది కాకుండా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఏం సూచించింది? బ్యారేజీ కుంగడపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కమిషన్ ఎదుట హాజరైన కొంతమంది రిటైర్డ్ ఇంజనీర్లతో కేసీఆర్ ఫోన్ ద్వారా మాట్లాడినట్లు-, కమిషన్ అడిగిన ప్రశ్నలు ఏమిటి? ఇంజనీర్లు ఇచ్చిన సమాధానాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై కూడా ఆయన చర్చించినట్లు సమాచారం. మొత్తంగా సమాధానాలు సిద్ధం చేసుకుని కమిషన్ ముందుకు హాజరయ్యేలా కెసిఆర్ సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

# ప్రజా సంక్షేమ పాలనలో కేసీఆర్ మించినోడు లేడు

## మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ప్రజా సంక్షేమ పాలనలో కేసీఆర్ మించినోడు మరి యొకరు లేరని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సి.ఏం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. తెలంగాణ ప్రథమ ముఖ్య మంత్రి కేసీఆర్ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రపంచంలో మరెక్కడా లేవన్నారు. అడినవే కాకుండా అవసరమున్న అనేక పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత కెసిఆర్ ది అన్నారు. ఇప్పటికీ



కేసీఆర్ పథకాలే తప్ప ప్రజల కు కొత్తగా ఒరిగింది ఏమి లేదు అన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేయలేకచేతు లెత్తిందన్నారు. ఎన్నికల సమయంలో6గ్యారంటీలు,420 హామీలు ఏమైనవో తెలియదు అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద కెసిఆర్ ఇచ్చిన లక్ష తప్ప తులం బంగారం ఊసే లేదన్నారు. ఒక్కరిద్దరికే పరిమితమైన సీఎంఆర్ఎఫ్ ను అందరికీ చేరువ చేసింది కెసిఆర్ అన్నారు. రైతు భరోసా కాదు నేడు వ్యవసాయానికే భరోసాలేకుండాపోయిందన్నారు. నారుమల్లల మారిన కల్లాలను చూసి రైతులు కన్నీళ్లు పెట్టు కుంటున్నారని తెలిపారు. ఇంత జరుగుతున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల్లో ఎలాంటి చలనం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులకు మోసపోయామని ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, మాజీ జెడ్పిటిసి జిడిబిక్షం, మాజీ లింగమంతు ల స్వామి దేవాలయం చైర్మన్ మద్ది శ్రీనివాస్ యాదవ్,అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచేర్వు తాసిల్దార్ ను సన్మానించిన బిజెపి నాయకులు



**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా మేళ్లచేర్వు మండలం తాసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన నూకల రాజేందర్ రెడ్డిని బుధవారం మేళ్లచేర్వు మండలం బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను సమర్థంగా పరిష్కరించే విధంగా తాసిల్దార్ నూకల రాజేందర్ రెడ్డి సేవలు ఉండాలని ఆకాంక్షిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమేళ్లచెరువు మండల బిజెపి అధ్యక్షులు గుండెబోయిన వీరబాబు ,మాజీ సర్పంచ్ తుమ్మల శ్రీనివాసరావు,మండల ప్రధాన కార్యదర్శి గోళ్ళ వినోద్ యాదవ్ ,మండల ఉపాధ్యక్షులు పంగా గురుస్వామి,నాగిరెడ్డి,సురేష్, తదితరులు ఉన్నారు.

# ఘనంగాఎన్టీఆర్ జయంతి వేడుకలు

## టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్



**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

పేదల పెన్నిధి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 102 జయంతి వేడుకలను హుజూర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన మాట్లాడుతూ సినీ రంగంలో రారాజుగా,రాజకీయ రంగంలోనూ నెంబర్ వన్ గా నిలిచి యుగ పురుషుని గా ఎన్టీఆర్ కీర్తించబడ్డాడన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం ఇవ్వడం,మహిళలకు ఆస్తిలో సమానహక్కు చట్టాన్ని తీసుకురావడం,మండల వ్యవస్థను ఏర్పాటు చేయడం,జనతా వస్త్రాలు ఇవ్వడం లాంటి ప్రజారంజకమైన పాలన అందించి పేదల దేవుడుగా ఎన్టీఆర్ నిలిచాడన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,తెలంగాణలోను తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందని తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒకరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,,మహిళలు,ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా సర్కిల్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ అడాహాక్ కమిటీ సభ్యులు వడ్డెం విజయ్ నగర నాయకులు గుండె పిన్ని నాగేశ్వరావు సౌలం లావణ్య గుడిపూడి నాగేశ్వరరావు నల్లమల శ్రీనివాస్ మంకెన శీను కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ సతీమణి కాన్పు

**భద్రాద్రి/అక్షిత బ్యూరో :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి లో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ జీతేష్ వి పాటిల్.తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపిన వైద్యులు.చాలకాలంగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లోనే పరీక్షలు చేయించుకుంటున్న కలెక్టర్ సతీమణి శ్రద్ధ జితేష్ పాటిల్.ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యంపై నమ్మకం పెంచిన కలెక్టర్ దంపతులు.











# మదనలాల్ అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఎంపి రవిచంద్ర



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మాజీ ఎమ్మెల్యే బానోత్ మదనలాల్ అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర.వైరా మాజి శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ అంత్యక్రియలు రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో నిర్వహించారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మదన్ లాల్ పార్థివదేహానికి బీఆర్ఎస్ పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాడే మోసి పాల్గొన్నారు.

# తెల్లగోర్ల సౌమ్య పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్బిఐ బ్యాంకు వద్ద తెల్లగోర్ల సౌమ్య పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు తెల్లగోర్ల లింగస్వామి-



దేవీ నాగమణి లు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్వీస్ సొసైటీ అధ్యక్షులు ఏటుకూరి వెంకట రామారావు ఉపాధ్యక్షులు తెల్లగోర్ల లింగస్వామి కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా మాజీ అధ్యక్షులు గెల్లా జగన్మోహన్ రావు వల్లంచట్ల భాస్కర్ రావు ఈసీ సభ్యులు పచ్చ తిరుపతయ్య కట్టెకోల కృష్ణ షేక్ ఖాసీం సాహెబ్ సర్వీస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ఆసరా

## రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్

## 20 ఎకరాల్లో అత్యాధునిక వసతులతో

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ మే 28 అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయడంతో నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి తోడ్పాటు ఇచ్చినట్లయిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. బుధవారం స్థాని మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేఖరులతో విద్యాశాఖ ఈ నెల 27న జారీ చేసిన జిఓఆర్టి నంబర్ 96 జారీ చేసిన రాష్ట్రంలో మంజూరు అయిన 20 స్కూల్ ల్లో మిర్యాలగూడ నియోజకవర్గానికి ఒక స్కూల్ మంజూరు చేయడం హర్షణీయమని, విద్యాశాఖను చూస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మీమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ఏర్పాటుతో మిర్యాలగూడ నియోజకవర్గం విద్యాపరంగా మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. అన్ని కులాల వారు ఈ స్కూల్ అన్ని కులాల స్కూలు కోసం మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామపంచాయతీ పరిధిలో 20 ఎకరాలు సేకరించామని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్అమిత్ తెలిపారు. అదేవిధంగా పాఠశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.200 కోట్లు మంజూరు మంజూరు చేయడం జరిగిందని త్వరలో నిర్మాణ పనులు చేపట్టే అవకాశం ఉందని ఆయన తెలిపారు.



# ఉపాధి హామీ సమస్యలపై మే 30న కలెక్టరేట్ వద్ద ధర్నా

## ఉపాధి హామీ కూలీలు , మెట్లు పాల్గొని విజయవంతం చేయండి

## జిల్లా వ్యవసాయ కార్మిక అధ్యక్షుడు బొల్లు యాదగిరి

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి–:**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉపాధిహామీ చట్ట రక్షణ కోసం ఈనెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధిహామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బొల్లు యాదగిరి , జిల్లా కమిటీ సభ్యులు వల్లంబట్ల శ్రీనివాసరావు కోరారు.

బుధవారం మండలంలోని అడ్డగూడూర్, గోవిందపురం,బొడ్డుగూడెం గ్రామాలలో ఉపాధి హామీ పని చేస్తున్న కార్మికులను కలిసి ఉపాధి హామీ కూలీల సమస్యల కొరకై కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రోజు కూలి 600 రూపాయలు , సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని , రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని , ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని, ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యంతో పాటు ఎక్స్గ్రేషియే కనీసం 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు , ఉపాధి హామీ కార్మికులు టి బాపమ్మ , జి జోజప్ప , జి స్వరూప , గూడెపు వెంకటయ్య , బాలెమ్ల మల్లయ్య , ఐలమ్మ, ఉపేంద్ర , బిక్షమయ్య , సత్తమ్మ, కమలమ్మ, సోమ నరసయ్య , యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# సే సూత్రంతో జరిగిన విధ్వంసం

## సంపాదకీయం...

జీన్ బాప్టిస్ట్ సే అనే ఫ్రెంచి ఆర్థికవేత్త 18వ శతాబ్దానికి చెందినవాడు. అతను ఒక సూత్రాన్ని ప్రతిపాదించాడు. "సరుకుల సరఫరాయే దానికి సరిపడా డిమాండ్‌ను సృష్టిస్తుంది" అన్నదే ఆ సూత్రం. దాని ప్రకారం ఏ ఆర్థిక వ్యవస్థలోనైనా, మొత్తంగా ఉత్పత్తి అయ్యే సరుకులకు సరిపడా డిమాండ్ ఉండి తీరుతుంది. డిమాండ్ కొరత ఉండే ప్రసక్తే రాదు. ఈ సూత్రాన్ని సమర్థిస్తూ అతడి వాదన ఇలా సాగింది: ఏ సరుకు ఎంత ఉత్పత్తి అవుతుందో దాని విలువకు సమానంగా దాని ఉత్పత్తితో సంబంధం కలిగివున్నవారి ఆదాయాలు కూడా సమకూరుతాయి. ఈ ఆదాయాన్ని వారు ఖర్చు చేయనూవచ్చు లేదా దాచుకోవచ్చు (పొదుపు చేయవచ్చు). ఏ మేరకు ఖర్చు అవుతుందో ఆ మేరకు ఆ సరుకులకు మళ్ళీ డిమాండ్ ఏర్పడుతుంది. ఏ మేరకు దాచుకుంటారో, ఆ మేరకు దాచుకున్న సొమ్ముతో పెట్టుబడికి అవసరమయ్యే సరుకులనైనా కొంటారు లేదా పెట్టుబడి పెట్టేవారికి రుణాల రూపంలోనైనా ఇస్తారు. అంటే ఎంత మొత్తాన్ని దాచుకుంటారో దానికి సరిసమానంగా ధనం పెట్టుబడి రూపంలో మార్కెట్‌లోకి ప్రవేశిస్తుంది.




ఆ రుణాల మీద వడ్డీ కూడా మార్కెట్ లోకి ఖర్చు రూపంలోనో, పెట్టుబడి రూపంలోనో తిరిగి ప్రవేశిస్తుంది. అందుచేత పెట్టుబడిదారీ వ్యవస్థలో పూర్తి స్థాయిలో అందరికీ ఉపాధి కల్పించి తీరాల్సిన ఆగత్యం ఏమీ లేదు. ఉత్పత్తి అయిన సరుకుల విలువకు సమానంగా ఆదాయాలు కూడా సమకూరుతాయి కనుక సరుకుల డిమాండ్ అనేది తప్పకుండా ఉంటుంది. కొన్ని సరుకుల విషయంలో సప్లైకి డిమాండ్ సరిపోకపోవచ్చు కాని మొత్తంగా ఆర్థిక వ్యవస్థను చూసినప్పుడు ఆ విధంగా ఉండదు. సప్లై ఎంత ఉంటుందో, డిమాండ్ కూడా అంతే ఉంటుంది."–ఇదీ సే చేసిన వాదన. సే సూత్రంతో ఒక సమస్య ఉంది. ప్రస్తుత కాలంలో ఎంత ఆదాయం సమకూరిందో ఆ ఆదాయమంతా ప్రస్తుత కాలంలో ఉత్పత్తి అయిన సరుకుల వినిమయం కోసమే ఖర్చు చేయబడుతుందని ఆ సూత్రం భావిస్తుంది. లేదా ఆ ఆదాయంలో కొంత భాగం దాచుకుంటే అలా దాచుకున్న మొత్తం కూడా ప్రస్తుత కాలంలోనే పెట్టుబడిగా తిరిగి మార్కెట్ లోకి వస్తుందని భావిస్తుంది. ఐతే ఆదాయాన్ని పొందినవారు దానిని డబ్బు రూపంలోనే దాచుకున్నప్పుడు ఏం జరుగుతుందన్నది సే సూత్రం వివరించలేదు. అలా కొంత ధనాన్ని దాచుకున్నప్పుడు మార్కెట్‌లోకి ప్రవేశించిన సరుకుల విలువకు సమానంగా డబ్బు మార్కెట్‌లోకి రాదు. అప్పుడు సప్లైకి సరిపడా డిమాండ్ ఉండదు. అటువంటప్పుడు తగ్గిన డిమాండ్‌కు అనుగుణంగా సరుకుల ధరలను గనుక తగ్గిస్తే అప్పుడు డబ్బు విలువ పెరుగుతుంది. దానిని మరింత ఎక్కువగా దాచుకోవాలన్న ట్రెండ్ పెరుగుతుంది. పెట్టుబడిదారీ ఆర్థిక సిద్ధాంతాన్ని సమర్థించే ఆర్థికవేత్తలు సే సూత్రాన్ని ఆమోదిస్తారు. దానిని సమర్థిస్తూ వారిలా వాదిస్తారు: పెట్టుబడిదారులు ఎప్పుడూ తమ సంపదను డబ్బు రూపంలో దాచుకోడానికి సిద్ధపడరు. డబ్బును వారు ఒక మారకపు సాధనంగానే పరిగణిస్తారు. అందుచేత సప్లై–డిమాండ్ సమతూకానికి ఎటువంటి ఇబ్బందీ తలెత్తదు". ఇది పూర్తిగా అర్థం లేని వాదన. అంతే కాకుండా, అనుభవాన్ని చూసినా ఇది చెల్లదు. అసలు సే సూత్రమే పెట్టుబడిదారీ వ్యవస్థకు అతకని సూత్రం. కార్ల్ మార్క్స్ అందుకే సే సూత్రాన్ని తూర్పారబట్టాడు. పెట్టుబడిదారీ సమాజం అధికోత్పత్తి దిశగా సాగుతుందని రుజువు చేశాడు. ఇంతకీ ఎప్పుడో పాత రోజుల్లోనే సే సూత్రం చెల్లుబాటు కాదని తేలిపోయిన తర్వాత ఇప్పుడు ఈ చర్చ దేనికి అన్న ప్రశ్న తలెత్తవచ్చు. సే సూత్రం చెల్లదని చెప్పినది మార్క్స్ ఒక్కడే కాదు. పెట్టుబడిదారీ ఆర్థికవేత్త అయిన కీన్స్ కూడా 1930 దశకంలో తెలత్తిన మహా మాంద్యం సందర్భంగా సే సూత్రం చెల్లదని తేల్చాడు. అప్పటికి పశ్చిమ దేశాలలోని ఆర్థిక వ్యవస్థలలో బోల్షివిక్–తరహా విప్లవాలు తలెత్తే ప్రమాదం ఉందని గ్రహించి, దాని నుండి పెట్టుబడిదారీ వ్యవస్థను కాపాడడానికి పూనుకున్నాడు. ఆ క్రమంలో ముందు పెట్టుబడిదారీ వ్యవస్థలో తలెత్తిన లోపాలను, బలహీనతలను నిజాయితీగా గుర్తించి ఆ తర్వాత ఆ వ్యవస్థను రిపేరు చేయడానికి పూనుకోవాలని భావించాడు. అప్పుడే విప్లవాలు తలెత్తకుండా జాగ్రత్త పడగలుగుతామని అనుకున్నాడు. అందుకే పెట్టుబడిదారీ వ్యవస్థలో సప్లైకి సరిపడా డిమాండ్ ఎప్పుడూ ఉంటుంది అన్న సే సూత్రం బొత్తిగా పనికిమాలినదని ప్రకటించాడు. ఇప్పుడు అదే సే సూత్రం మళ్ళీ ఆర్థిక చర్చల్లో చోటు సంపాదించింది కనుకనే దానిని మనం ఇక్కడ చర్చిస్తున్నాం. నిజానికి నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థను సమర్థించుకోడానికి సే సూత్రమే ప్రాతిపదికగా ఉంది. నెహ్రూ–మహల్‌నోబిస్ వ్యూహంగా ఆర్థికవేత్తలు పిలిచే ప్రభుత్వ నియంత్రణలోని ఆర్థిక వ్యవస్థను తోసిపుచ్చడానికి, దాని స్థానంలో నయా ఉదారవాద విధానాన్ని ప్రవేశపెట్టడానికి కావలసిన మేథోపరమైన ప్రయత్నాలు నిజానికి 1970 దశకం చివర్లోనే మొదలయ్యాయి. నాలుగు దేశాలు %–% దక్షిణ కొరియా, తైవాన్, హాంగ్‌కాంగ్, సింగపూర్–'ఆసియా పులులు' గా ఎదిగి భారతదేశం కన్నా చాలా ఎక్కువ వృద్ధిరేటును నమోదు చేయగలిగాయంటే దానికి కారణం ఆ దేశాలలో ప్రభుత్వ నియంత్రణ నుండి ఆర్థిక వ్యవస్థలు బైటపడడమే అని ఆ మేథావులు వాదించారు. అదే మార్గంలో తక్కిన దేశాలు కూడా ప్రభుత్వ నియంత్రణ లేని ఆర్థిక వ్యవస్థలను అనుసరించడం ప్రారంభిస్తే ఆ దేశాలు కూడా అధిక వృద్ధిరేటు సాధించగలుగుతాయని వారు ప్రచారం చేశారు. "ముడుచుకుపోయే" దృష్టితో ఉండే 'నెహ్రూ నమూనా'ను విడిచిపెట్టి ఎగుమతుల మార్కెట్‌ను అందుకునే విధంగా వృద్ధి సాధించేందుకు నయా ఉదారవాద విధానాన్ని చేపట్టాలని బోధించడం మొదలుపెట్టారు. అప్పుడే భారతదేశం కూడా 'ఆసియా పులి' గా ఎదుగుతుందని వారు చెప్పారు. ఐతే వీళ్ళు ముందుకు తెచ్చిన ఈ వాదన బొత్తిగా పనికిమాలినది. ప్రపంచ మార్కెట్ మొత్తంగా ఒక వేగంతో విస్తరిస్తూ వుంటే, అప్పుడు అన్ని దేశాల మొత్తం ఉత్పత్తిని కలిపి చూసినప్పుడు ఆ ఉత్పత్తి కూడా అదే వేగంతో విస్తరించగలుగుతుంది తప్ప అంతకన్నా ఎక్కువ వేగంతో కాదు (మార్కెట్ విస్తరణ వేగం ఎంత ఉంటే ఉత్పత్తి పెరుగుదల వేగం కూడా అంతే ఉంటుంది). కొన్ని దేశాలు మార్కెట్ విస్తరణ వేగం కన్నా ఎక్కువ వేగంతో తమ ఉత్పత్తిని పెంచుకుని పోగలుగుతున్నాయంటే దానికి కారణం తక్కిన దేశాలు తమ తమ ఉత్పత్తులను మార్కెట్ వేగం కన్నా తక్కువ వేగంతో చేపట్టడమే. ఇప్పటివరకూ ఉత్పత్తి వేగంలో వెనుకబడ్డ దేశాలు గనుక ఇప్పుడు ఉత్పత్తి వేగాన్ని పెంచడం జరిగితే అప్పుడు ఇంతవరకూ వేగంగా పెరుగుతున్న దేశాలు దెబ్బ తింటాయి. ప్రవేశిద్దామని అనుకుంటే అది వాస్తవాన్ని విస్మరించడమే ఔతుంది. ప్రపంచం మొత్తం మీద ఉన్న స్థూల డిమాండ్ పరిమితం అన్నదే ఆ వాస్తవం.


# మైత్రి నగర్ పార్కు స్థలంలో రాత్రికి రాత్రే మట్టి కుప్పలు కబ్జాకి యత్నించిన కబ్జారాయుళ్ళు..

### అలెర్ట్ అయిన హైడ్రా అధికారులు ప్రభుత్వ. నోటీస్ బోర్డులు ఏర్పాటు..




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మైత్రి నగర్ ఫేస్ –1 కాలనీ పార్కు ఎకరా స్థలంలో రాత్రికి రాత్రే మట్టి కుప్పలు వేసిన గుర్తు తెలియని వ్యక్తులు పార్కు స్థలాన్ని కాపాడాలని హైడ్రా కు ఫిర్యాదు చేసిన కాలని వాసులు. అలెర్ట్ అయిన హైడ్రా టీం వెంటనే స్పందించి కాలని వాసుల పిర్యాదుతో హైడ్రా పార్కు స్థలంలో మట్టి కుప్పలు తొలగించిన హైడ్రా అధికారులు. వెంటనే పార్కు చుట్టు హైడ్రా అధికారులు ప్రభుత్వ నోటీస్ బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములు, పార్కు ,ప్రజాహితం కోసం కేటాయించిన స్థలాలు కబ్జా చేస్తే ప్రజలు వెంటనే కంప్లయింట్ ఇచ్చిన వెంటనే ఎంతటి వారి పైన ఐన చర్యలు తీసుకుంటాం అని హైడ్రా అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.




# ఘనంగా శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ నాయకులు రవి యాదవ్ జన్మదిన వేడుకలు...





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మసీద్ బండ లో బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ మాజీ వైస్ ప్రెసిడెంట్ యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, అభిమానులు కాలనీవాసులు, అందరు అధిక సంఖ్యలో విచ్చేసి యువ నాయకునికి గజమాలతో సత్కరించి యువ యువ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత ఉదయం నుండి ప్రారంభమైన అభిమానుల కోలాహలం తో డప్పు చప్పుళ్ళు, డీజే సౌండ్స్ తో భారీ క్రేన్ తో గజమాలతో సత్కరించి అనంతరం వేదిక వద్ద కి చేరిన రవియాదవ్ కి బి ఆర్ ఎస్ పార్టీనాయకులు, మహిళలు అభిమానులు ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ బోకెలతో, పూలమాలలతో, శాలువా లతో సత్కరించి మొక్కలు, నోట్ బుక్ లు అందజేసి ఆయన నిండూ నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి అన్న సమారాధన కార్యక్రమం ను నిర్వహించారు. కార్యక్రమం లో సీనియర్ నేతలు వాలా హరీష్ రావు, గోపరాజు శ్రీనివాస్ రావు, కదిలింది రోజా, బి ఎస్. ఎన్ కిరణ్ యాదవ్, శ్రీకాంత్, ఎర్రబెల్లి సతీష్ రావు, మియాపూర్ కేసీఆర్, రాష్ట్ర యువనేత రవీందర్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, పాత్రికేయులు, ప్రజా సంఘాల నేతలు, పలు పార్టీలకు చెందిన సీనియర్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ నా జన్మదిన సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నానని తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి కొమ్మూరి ఆర్థిక సహాయం




**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మెరుగు శ్రీధర్– తండ్రి (మెరుగు శ్రీరాములు) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహకారంతో 5000 రూపాయలను, మండల నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణ, నల్ల పోచమ్మ టెంపుల్ చైర్మన్ గూడెం మహేష్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు ఆరుట్ల వినీత్ బాబు, మరియు నాయకులు తాళ్లపల్లి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బాగోతం బాల చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువు వరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం చౌళ్ల రామారం గ్రామానికి చెందిన పెద్ద గౌడ్ ఖమ్మం పాటి లింగయ్య– స్వరాజ్యం దంపతుల ద్వితీయ కుమారుడు ఖమ్మంపాటి గణేష్ – శ్యామల వివాహ మండల కేంద్రంలోని రఘురామ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి ఈ కార్యక్రమంలో తోట రవీందర్, నిమ్మన గోటి యాదరాములు,ఖమ్మంపాటి సోమన్న,ఖమ్మంపాటి బిక్షమయ్య, నిమ్మన గోటి లోగయ్య, ఖమ్మంపాటి మొగులయ్య, చింతల శ్రీనివాస్, పసునూరి శోభన్ బాబు, దొంతూజు ఉపేందర్, నిమ్మనగోటి చరణ్,మందుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## ఆట



# ఆర్‌సీబీ అభిమానుల్లో కొత్త ఆశలు

**అక్షిత ప్రతినిధి :**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. ఈ సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచి, క్వాలిఫైయర్ 1 ఆడేందుకు అర్హత సాధించింది. ఆర్‌సీబీ చరిత్రను పరిశీలిస్తే, ప్రతిసారి పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచిన సందర్భంలో ఫైనల్‌కు చేరుకుంది. ఇది ఆర్‌సీబీ అభిమానుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది.ఆర్‌సీబీ ఐపీఎల్ చరిత్రలో మూడుసార్లు (2009, 2011, 2016) ఫైనల్‌కు చేరుకుంది. ఈ మూడు సందర్భాల్లోనూ లీగ్ దశలో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచింది. ఆర్‌సీబీ లీగ్ దశలో రెండవ స్థానంలో నిలిచి, డెక్కన్ ఛార్జర్స్ (అప్పటి హైదరాబాద్ ఫ్రాంచైజీ)తో ఫైనల్‌లో తలపడింది. 2011 సీజన్: ఆర్‌సీబీ లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచి, చెన్నై సూపర్ కింగ్స్ తో ఫైనల్‌లో ఆడింది. 2016 సీజన్: ఆర్‌సీబీ లీగ్ దశలో రెండవ స్థానంలో నిలిచి, సన్‌రైజర్స్ హైదరాబాద్ తో ఫైనల్‌లో పోటీపడింది.ఈ మూడు సందర్భాల్లోనూ ఆర్‌సీబీ టైటిల్ గెలవలేకపోయినా, ఫైనల్‌కు చేరుకుంది. ఈసారి కూడా టాప్ 2లో నిలవడంతో, ఆర్‌సీబీ ఫైనల్‌కు చేరుకుంటుందనే అంచనాలు బలంగా ఉన్నాయి.ఆర్‌సీబీ ఇప్పుడు పంజాబ్ కింగ్స్ తో క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఆర్‌సీబీ నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఒకవేళ ఓడినా, క్వాలిఫైయర్ 2లో ఎలిమినేటర్ విజేతతో మరో అవకాశం లభిస్తుంది. ఆర్‌సీబీ అభిమానులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ట్రోఫీ ఈసారి దక్కుతుందేమో చూడాలి. టాప్ 2లో నిలిస్తే ఫైనల్‌కు చేరుకునే ఆర్‌సీబీ చరిత్ర ఈసారి టైటిల్ గెలిచి కొత్త చరిత్ర సృష్టిస్తుందో లేదో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాలి.





# ముంబయి జట్టులోకి బెయిర్ స్టో

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ ప్లేఆఫ్స్ మ్యాచ్?లపై క్లారిటీ వచ్చేసింది. క్వాలిఫయర్? 1లో పంజాబ్– ఆర్సీబీ, ఎలిమినేటర్? మ్యాచ్?లో గుజరాత్– ముంబయి తలపడనున్నాయి. నాలుగు జట్లు ఛాంపియన్?గా నిలవడమే లక్ష్యంగా ప్లేఆఫ్స్? బరిలో దిగనున్నాయి. ఈ నేపథ్యంలో ముంబయి ఇండియన్స్?కు కాస్త ఊరటనిచ్చే వార్త.ప్లేఆఫ్స్ పోరు?లో ముంబయి జట్టులో టీ20 స్టార్ ప్లేయర్ బరిలో దిగనున్నాడు. ఆల్?రౌండర్? విల్ జాక్స్? స్థానాన్ని ఇంగ్లాండ్ ప్లేయర్ బెయిర్ స్టో భర్తీ చేయనున్నాడు. ఇప్పటికే ముంబయి క్యాంప్?లో చేరిన బెయిర్ స్టో, నెట్స్?లో తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ముంబయి తమ సోషల్ మీడియా అకౌంట్?లో పోస్ట్ చేసింది. మే 30న గుజరాత్?తో జరగనున్న ఎలిమినేటర్ మ్యాచ్?లో బెయిర్ స్టో బరిలో దిగడం పక్కా! ఇది ముంబయికి కలిసొచ్చే అంశం. దీంతో ముంబయి ఫ్యాన్స్? ఫుల్ ఖుషి అవుతున్నారు.సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మతో కలిసి బెయిర్ స్టో ఓపెనింగ్ చేసే ఛాన్స్ ఉంది. తొలి బంతి నుంచే హిట్టింగ్ ప్రారంభించే రోహిత్?తో బెయిర్ స్టో జతకట్టనుండడం అభిమానుల్లో అంచనాలు పెంచేస్తోంది. అటు రోహిత్– ఇటు బెయిర్ స్టో ధనాధన్ ఇన్నింగ్స్?తో జట్టుకు మంచి ఆరంభం ఇవ్వాలని ముంబయి ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కాగా, గతేడాది జరిగిన మెగా వేలంలో బెయిర్? స్టో అన్?సోల్డ్?గా మిగిలి పోయాడు. వేలంలో అతడిని ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. తాజాగా ఈ టోర్నీలో ఆడే ఛాన్స్ దక్కింది. విల్ జాక్స్?కు రిప్లేస్?మెంట్?గా ముంబయి బెయిర్ స్టోను తీసుకుంది. అతడు రూ. 5.25 కోట్లకు ముంబయి జట్టుతో చేరాడు.కాగా, ముల్లాన్?పుర్ వేదికగా మే 30న గుజరాత్– ముంబయి మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్?లో నెగ్గిన జట్టు క్వాలిఫయర్ 2కు అర్హత సాధిస్తుంది. ఓడిన టీమ్ టోర్నీ నుంచి ఎలిమినేట్ అవుతుంది.

# ఐటీ రిటర్నుల గడువు పెంపు

## సెప్టెంబర్ 15 వరకు పెంచిన సీబీడీటీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఆదాయ పన్ను చెల్లింపుదారులకు ఐటీ శాఖ శుభవార్తను అందించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను ఐటీ చెల్లింపులు గడువును సెప్టెంబర్ 15 వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. దీంతో అసెస్‌మెంట్ ఏడాది (ఏవై) 2025-26కిగాను జూలై 31 వరకు ఉన్న గడువును మరో నెలన్నర పెంచినట్టు అయింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సీబీడీటీ) ఒక ప్రకటనలో వెల్లడించింది. ఐటీఆర్‌లో మార్పులు చోటు చేసుకోవడం, యుటిలిటీ వ్యవస్థ అమలుకు అవసరమైన సమయాన్ని పరిగణనలోకి తీసుకున్న సీబీడీటీ ఐటీ గడువును పొడిగించింది. పన్ను చెల్లింపుదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఐటీ రిటర్నులు దాఖలు చేయడానికి ఐటీ శాఖ నిరంతరంగా కృషి చేస్తున్నదని, దీంట్లోభాగంగానే ఐటీ ఫామ్‌లో పలు మార్పులు చేసింది.ఈ నోటిఫై చేసిన ఐటీ ఫామ్‌తో చెల్లింపుదారులు సులభతరంగా, పారదర్శకతను పెంచడం, ఖచ్చితమైన సమాచారం అందించాలనే ఉద్దేశంతో సీబీడీటీ పలు మార్పులు చేసిన విషయం తెలిసిందే. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్ జారీ ఆలస్యం కావడమే ఇందుకు కారణమని తెలిపింది. '2025-26 మదింపు సంవత్సరానికిగాను నోటిఫై చేసిన ఐటీఆర్ ఫారాల్లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా టెక్నాలజీని అప్‌డేట్ చేయడానికి సమయం పట్టింది. పన్ను చెల్లింపుదారులు ఎలాంటి అవాంతరాలు లేకుండా రిటర్నులు ఫైల్ చేయడం కోసం ఈ గడువును పెంచినట్టు ఐటీ శాఖ తన ఎక్స్‌లో పేర్కొంది.

## రూ.50 లక్షల లోపు ఆదాయం..

రూ.50 లక్షల లోపు ఆదాయం కలిగిన వ్యక్తిగత, హెచ్‌యూఎఫ్‌లు ఫామ్–1, 4తో ఐటీ రిటర్నులు దాఖలు చేయాల్సివుంటుంది. ప్రస్తుతం ఈక్విటీల నుంచి రూ.1.25 లక్షల వరకు దీర్ఘకాలిక మూలధన లాభాలు పొందిన సంస్థలు అటువంటి ఆదాయాన్ని ఐటీఆర్ 1, 4 ఫామ్‌లో చూపిం చుకోవచ్చును. గతంలో వీరు ఐటీఆర్–2ను దాఖలు చేయాల్సివుండేది. దీంతోపాటు 80సీ, 80జీజీ, ఇతర సెక్షన్ల కింద డిడక్షన్ క్లెయింకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పలు మార్పులు చేసింది.సాధారణంగా, ఐటీఆర్ ఫామ్‌లను ప్రతీ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా నోటిఫై చేస్తుండగా, ఈసారి మాత్రం నూతన ఆదాయ పన్ను చట్టం ప్రవేశపెట్టడంతో ఆలస్యమైందని, దీంతో ఐటీ ఫామ్‌లలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయని సీబీడీటీ వర్గాలు పేర్కొన్నాయి.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## బిజినెస్..

# ఎల్ఐసీ లాభం 19,013 కోట్లు

## క్యూ4లో 38 శాతం పెరిగిన ప్రాఫిట్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశీయ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) అంచనాలకుమించి రాణించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికిగాను సంస్థ రూ.19,013 కోట్ల నికర లాభాన్ని గడించింది. 2023–24 ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.13,763 కోట్లతో పోలిస్తే 38 శాతం వృద్ధిని కనబరిచినట్టు పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2,50,923 కోట్ల నుంచి రూ.2,41,625 కోట్లకు తగ్గింది. దీంట్లో తొలి–ఏడాది ప్రీమియం వసూళ్లు రూ.13,810 కోట్ల నుంచి రూ.11,069 కోట్లకు తగ్గినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది.అలాగే రెన్యూవబుల్ ప్రీమియం వసూళ్లు రూ.77,368 కోట్ల నుంచి రూ.79,138 కోట్లకు పెరిగాయి. మరోవైపు, గడిచిన ఆర్థిక సంవత్సరం మొత్తానికి రూ.8,84,148 కోట్ల ఆదాయంపై రూ.48,151 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా మంగళవారం సమావేశమైన కంపెనీ బోర్డు..ప్రతి షేరుకు రూ.12 తుది డివిడెండ్‌ను అందిస్తున్నట్టు ప్రకటించింది. అలాగే పాలసీహోల్డర్లకు రూ.56,190 కోట్ల బోనస్ చెల్లింపులు జరపనున్నట్టు పేర్కొంది.ఈ సందర్భంగా ఎల్ఐసీ ఎండీ, సీఈవో సిద్ధార్థ మొహంతీ మాట్లాడుతూ.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సవాళ్లు ఉన్నప్పటికీ వృద్ధిని నమోదు చేసుకున్నట్టు, తొలి ఆరు నెలల్లో ఆశాజనక పనితీరు కనబరిచినట్టు చెప్పారు. పలు ఉత్పత్తులను మళ్లీ విడుదల చేయడం కలిసొచ్చిందన్నారు. హెల్త్‌కేర్ రంగంలోకి అడుగపెట్టడంలో భాగంగా వాటా కొనుగోలుపై ఆయన స్పందిస్తూ..ప్రస్తుతం ఇది చర్చల దశలో ఉన్నదని, వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో బోర్డు నిర్ణయం తీసుకుంటుందన్నారు.

# లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు పటిష్ట కార్యాచరణ అమలు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-లబ్ధిదారులకు వ్యాపార నైపుణ్యాలపై సంపూర్ణ శిక్షణ**

**-జూన్ 2 నాడు యువ వికాసం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక లాభదాయకమైన స్వయం ఉపాధి యూనిట్ ఎంపిక నైపుణ్య శిక్షణ అందించడం యూనిట్ గ్రౌండింగ్ తర్వాత పర్యవేక్షణ వంటి పలు అంశాల గురించి డిప్యూటీ సీఎం చర్చించి పలు సూచనలు జారీ చేశారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ధి పొందాలని యువతను వ్యాపార వేత్తలుగా మార్చేలా ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జూన్ 2న ఎంపిక చేసిన లబ్ధిదారులకు రాజీవ్ యువ వికాసం ఉపాధి యూనిట్ మంజూరి పత్రాలను అందజేయాలని అన్నారు. జూన్ 2 నాడు మంజూరు చేసే లబ్ధిదారులలో అన్ని వర్గాలకు చెందిన వారు ఉండేలా చూడాలని జూన్ నుంచి ప్రతి నెలా యువ వికాసం యూనిట్ గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల వారీగా లబ్ధిదారులకు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి కార్యాచరణ రూపొందించాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య బీసీ సంక్షేమ అధికారిణి జి జ్యోతి ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు మైనార్టీ సంక్షేమ అధికారి పురందర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి...!

**పంచతంత్ర థీమ్ తో పార్క్...!!**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!**





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.బుధవారం , పట్టణంలో గల బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రూ. కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ మేరకు బతుకమ్మ కుంట ను పంచతంత్ర థీమ్ తో అభివృద్ధి చేయాలనీ,సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, కాలిబాట, గజిబోలు, లైటింగ్, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులను వేగవంతం చేసి, 15 రోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే కుంట పూడికతీత పనులను కూడా త్వరగా పూర్తిచేయాలని సూచించారు.త్వరగా అభివృద్ధి పనులను పూర్తి చేసి.. పట్టణ వాసులకు బతుకమ్మ కుంట ని వాడుకలోకి తీసుక రావాలన్నారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంట మునిసిపల్ డి ఈ రాజ్ కుమార్, ఏ ఈ మహిపాల్ పాల్గొన్నారు.

# సంక్రమిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు కాపుల కనపర్తి సంగెం మండలము, వసంతపురం వరంగల్ మండలాల్లో పర్యటించి వైద్యాధికారులను , వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య, డాక్టర్ మోహన్ సింగ్, స్థానిక పల్లె దవఖాన డాక్టర్లు , సీసీ నాగరాజు, మరియు వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం

## మాజీ రాజ్యసభ సభ్యుడుబడుగుల లింగయ్య యాదవ్



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ ఐ ఎం ఐ ఫంక్షన్ హాల్ లో శ్రీ కృష్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి 2025 మార్చి లో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో 450 మార్కులు కంటే ఎక్కువ మార్కులు సాధించిన 127 మంది యాదవ విద్యార్థులకు 4 లక్షలు నగదు పంపిణి చేశారు. ట్రస్టు చైర్మన్ ఊర రామూర్తి యాదవ్ అధ్యక్షనా జరిగిన కార్యక్రమం లో మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ నీతి నిజాయితీ గల యాదవులు విద్య, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యం కావాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులు గ్రంధాలయల్లు, టీవీ ల ద్వారా విజ్ఞాన%శీ% పొందాలని కోరారు. శ్రీ కృష్ణ ట్రస్టు అభివృద్ధికి కృషి చేస్తున్నారు. కోదాడ మాజీ శాసనసభ్యుడు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి తరువాత 5 ఇయర్స్ కష్టపడి, ఇష్టపడి చదవాలనారు. లగ్జరీ జీవితం కావాలంటే చదువు తో నే సాధ్యమని పేర్కొన్నారు. మట్టిలో మాణిక్యాలను తీయడానికి శ్రీ కృష్ణ సేవా ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందనారు. మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ మాట్లాడితూ సూర్యాపేట జిల్లా యాదవ్ విద్యార్థులకు బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యాను అందించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. శ్రీ కృష్ణ సేవా ట్రస్టు ను మరింత బలోపేతం చేయాలన్నారు. ముందుగా నకిరేకల్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య యాదవ్ కేరిర్ గైడెన్స్ అవగహన కలిపించారు. ఈ కార్యక్రమం లో ట్రస్టు సభ్యులు మర్యాద సైదులు యాదవ్, పోలెబోయిన నర్సయ్య యాదవ్, రాము యాదవ్, గొడ్డేటి సైదులు యాదవ్, కోడి సైదులు యాదవ్, మహేష్ యాదవ్, వజ్జ వీరయ్య యాదవ్, ఊర గాయత్రి యాదవ్, సుంకర బోయిన వెంకన్న యాదవ్, తూము వెంకన్న యాదవ్, శ్రీమాన్ యాదవ్, ఎల్లగాబోయిన మధు యాదవ్,తదితరులు ఉన్నారు.

# మహబూబ్ నగర్‌ను పరిశుభ్రంగా ఉంచాలి





## కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

వర్షాకాలంలో పట్టణం పరిశుభ్రతగా ఉంచేలా వార్డ్ అధికారులు వార్డ్ లలో పారిశుధ్య నిర్వహణ సమర్థంగా నిర్వహించాలనిజిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ వార్డు అధికారులకు ఏర్పాటు చేసిన దిశానిర్దేశం కార్యక్రమ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ వార్డు అధికారులు ప్రభుత్వ పథకాల అమలులో వారి వార్డులలో వారిదే కీలక పాత్ర అని ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డులు వంటివి వార్డులలో వార్డు అధికారులే పరిశీలించాలని. ప్రతి రోజు ఉదయమే మీ వార్డు కు చేరుకుని చెత్త సేకరించడానికి సిబ్బంది వస్తున్నారో లేదో గుర్తించాలని, తడి, పొడి చెత్త వేరుగా సేకరిస్తున్నారా, ప్రజలు చెత్తను వేరు చేసి ఇస్తున్నారా లేదా పది ఇండ్ల లోని వారికి అడిగి తెలుసుకుని వారి వివరాలు రాసుకోవాలని. చెత్త సేకరించే వారు రానట్లయితేపై అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఖాళీ స్థలం లో చెత్త ఉంటే ఆ స్థలం వారి వివరాలు పక్కా ఇంటి వారి ద్వారా తెలుసుకుని ఆ స్థలాన్ని శుభ్రం చేసుకుని, బౌండరీలు నిర్మించుకోవాలని లేదా పెనాల్టీ కట్టాల్సి వస్తుందని వారికి తెలియజేయాలని. కాలువలను ఎప్పుడూ శుభ్రం చేస్తున్నది, ఎంత మంది కాలువలు శుభ్రం చేయడానికి వస్తున్నారు వంటివి పరిశీలించాలని. ఎవరైనా సిబ్బంది రాకుంటే జవాన్ కు తెలియజేయాలని లేదా పై అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. వార్డులలో త్రాగునీరు ఎన్ని రోజులకు, ఎప్పుడెప్పుడు వస్తుందో లైన్ మెన్ ద్వారా తెలుసుకోవాలని, ఒక పది ఇండ్లలోని వారిని త్రాగునీరు గురించి అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఇప్పుడు వచ్చే వర్ష కాలంలో కాలువలో మురికి అలాగే ఉండకుండా తీసేలా చర్యలు తీసుకోవాలని, వార్డులలో దోమల నివారించేందుకు ఫాగింగ్ మిషన్ లను సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్లపై, కాలువలలో చాలా చోట్ల చెత్త, ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలతో నిండి ఉంటున్నాయని, వాటిని శుభ్రం చేసేలా వార్డు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని. నాళాల్లో చెత్త చేరకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని. కూలడానికి ఉన్న పాత ఇండ్లు, పాఠశాలలను గుర్తించి వారిని కమ్యూనిటీ సెంటర్లలో ఉంచాలని. విధి లైట్లు పని చేస్తున్నాయో లేదో పరిశీలించి సంబంధిత అధికారులకు వార్డు అధికారులు తెలియజేయాలని అన్నారు. మున్సిపల్ పర్మిషన్ లేకుండా ఎవరైనా నిర్మాణాలు చేస్తునట్లయితే వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు వార్డులలో ఎవరైనా కొత్తగా ఇల్లు కట్టుకుంటున్నట్లయితే వారికి ముందు వైపు కొంత భాగం వదిలి కట్టుకోవాలని తెలుపాలని. అగ్ని ప్రమాదాలు వంటివి జరిగినప్పుడు ఇంటి చుట్టూ తిరిగేలా, అంబులెన్సు సిబ్బంది మనుషులను అంబులెన్స్ లో తరలించేందుకు ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆ విధంగా నిర్మాణాలు చేపట్టాలని అవగాహన కలిగించాలని కలెక్టర్ వార్డు అధికారులకు సూచించారు. ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ వంటివి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు వార్డులలో మున్సిపల్ పార్కులు వుంటే వాటిని అప్పుడప్పుడు తనిఖీ చేయాలని, పార్క్ పచ్చగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పార్కును ఎవరు ఆక్రమించిన వార్డు అధికారులపై అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. వార్డు లలో ఎంత మందికి త్రాగునీరు నల్ల కనెక్షన్ లేదో తెలుసుకోవాలని. ప్రతి వార్డు అధికారులకు వారి వార్డులో ఒక ఆఫీస్ వార్డు అధికారి కార్యాలయం వార్డు నంబర్ ఉండే బోర్డును ఏర్పాటు చేసి అందులో ఒక టేబుల్, కుర్చీలు, రిజిస్టర్లు, ఇతర సామాన్లు పెట్టుకొనుటకు బీరువా ఏర్పాటు చేయాలని కమిషనర్లకు తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా వచ్చిన వంద రోజుల యాక్షన్ ప్లాన్ ను అందరూ అధికారులు వంద శాతం అమలుచేయాలని కలెక్టర్ అన్నారు. ఫ్రైడే డ్రై డే వంటి కార్యక్రమాలను నిర్వహించాలని. వార్డు అధికారి వారి వార్డు కు వెళితే వార్డులోని ప్రజలు వార్డు అధికారి అని గుర్తుపట్టాలని ఆ విధంగా ప్రతి రోజు పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహబూబ్ నగర పాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జడ్చర్ల, మున్సిపల్ కమిషనర్ భూత్పూర్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు, వార్డు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ స్థానిక ఎన్నికలపై లేదా**

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న ధ్యాస స్థానిక ఎన్నికలపై సంస్థల ఎందుకు లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి సంవత్సరం నర గడుస్తున్నా ఇప్పటికి ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు.నిధులు రాక అభివృద్ధి లేక పాలన కుంటుపడిందన్నారు. గ్రామాల్లో మౌలిక సమస్యలు పేరుకుపోయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా పాలన అని ప్రచారానికే ప్రభుత్వం పరిమితమయ్యిందని హెద్దేవా చేశారు. ఆడంబరంగా అందాల పోటీలు నడుపుతున్న రేవంత్ ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహిచే సోయి లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు,కల్లూరి నగేష్,గొరిగే సోములు,నాగటి ఉపేందర్, ఎండీ రఫీక్, అవనగంటి నగేష్, మేడి గణేష్, బోడిగే రజిత తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్ కార్యాలయం పై ఏసీబీ అధికారులు సోదలు

**-ఓ భూమి విషయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ 12లక్షలు డిమాండ్ చేసినట్లు ఆధారాలు**

**9 లక్షలకు బేరం కుదుర్చుకోగా, అందులో ఆర్డీవో, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ లకు వాటా...!**

ఇబ్రహీంపట్నం,అక్షిత ప్రతినిధి: తహసీల్దార్ కార్యాలయం పై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ఐ కృష్ణ రూ.12 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.వివరాలలోకి వెళ్తే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తహసీల్దార్ కార్యాలయం పై బుధవారం ఏసీబీ అధికారులు డీసీపీ అనంద్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. కాగా ఇబ్రహీంపట్నం మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ అదిబట్ల మున్సిపాలిటీకి చెందిన జమ్మ శంకర్ కు అదిబట్లలోని టిసిఎస్ సమీపంలోని సర్వే నెం. 355 లోని 17 గుంటల భూమి విషయంలో 10 గుంటల భూమి రిజిస్ట్రేషన్ కాగా, మిగతా ఏడు గుంటల భూమి నిషేధిత జాబితాలో లిస్ట్ లో చేర్చారు. కాగా ఏడు గుంటల భూమి విషయంలో గత నాలుగు నెలల నుండి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగగా నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దింతో సదరు వ్యక్తి రిజిస్ట్రేషన్ కోసం





స్లాట్ బుక్ చేసుకోగా, డిప్యూటీ తహసీల్దార్ ఆర్ఐ రిపోర్ట్ కోరారు కాగా, ఆర్ఐ కృష్ణ రిపోర్ట్ కోసం రూ. 12 లక్షలు లంచం డిమాండ్ చేయగా సదరు వ్యక్తి 9 లక్షలకు బేరం కుదుర్చుకొని ఇవ్వలేని పరిస్థితిలో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. కాగా ఏసీబీ అధికారులు పక్కా ఆధారాలు, సమాచారంతో బుధవారం తహసీల్దార్ కార్యాలయం పై దాదాపు మూడు గంటలకు పైగా సోదలు నిర్వహించారు. ఈ సోదలలో ఆర్ ఐ కృష్ణ ను విచారించగా... బేరం కుదుర్చుకున్న అమౌంట్ ను తనతో పాటు ఉన్నత అధికారులకు కూడా చెందుతుందని తెలిపారు. అనంతరం ఏసీబీ అధికారులు ఆర్ ఐ కృష్ణ అదుపులోకి తీసుకున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA





# స్పిరిట్ సినిమా కోసం యానిమల్ హీరోయిన్‌కి అంత రెమ్యునరేషనా .. జాక్‌పాట్ కొట్టేసింది..!

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న చిత్రం స్పిరిట్. ఈ మూవీ ఇంకా మొదలే కాలేదు, కాని ఈ మూవీ గురించి నిత్యం అనేక వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తుంటాయి. ఇందులో దీపికా పదుకొణేని హీరోయిన్‌గా అనుకొని ఆమెకి స్టోరీ కూడా చెప్పాడు సందీప్. కాకపోతే ఆమె హ్యాండిచ్చింది. అనేక కండీషన్స్ పెట్టడంతో సందీప్.. యానిమల్ హీరోయిన్‌ని సంప్రదించి ఆమె ఫైనల్ అయ్యాక స్పిరిట్ హీరోయిన్ త్రిప్తి డిమ్రి అని అఫీషియల్‌గా ప్రకటించాడు. త్రిప్తి డిమ్రికి యానిమల్‌లో అవకాశం ఇచ్చిన సందీప్ ఇప్పుడు ప్రభాస్ స్పిరిట్‌లోను అవకాశం ఇవ్వడంతో అమ్మడికి ఆనందానికి అవధులు లేవు.త్రిప్తి డిమ్రీకి యానిమల్ చిత్రంలో అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇక స్పిరిట్ లోనూ అది కూడా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన నటించే ఛాన్స్ ఇవ్వడంతో ఆమె రేంజ్ అమాంతం పెరిగిపోయింది. అయితే దీపికా పదుకొనేని ఈ సినిమా నుండి తొలగించడానికి ఆమె 20 కోట్ల రూపాయలకు పైగా రెమ్యునరేషన్ డిమాండ్ చేయడమే అని అంటున్నారు. అంతేకాకుండా, ఆమె ఇటీవలే తల్లి అయినందున షూటింగ్ సమయాన్ని తగ్గించాలని కోరడం సందీప్‌కి నచ్చలేదట. అందుకే ఆమె స్థానంలో యానిమల్ నటి త్రిప్తి డిమ్రీకి స్పిరిట్ లో ఆఫర్ ఇచ్చారు సందీప్. అయితే ఈ సినిమాకి త్రిప్తికి ఏకంగా 4 కోట్ల రూపాయలు రెమ్యునరేషన్ ఇస్తున్నట్టు సమాచారం.



# తమిళం నుంచే కన్నడ పుట్టింది!



తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ ప్రముఖ నటుడు కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. తాను నటించిన థగ్‌లైఫ్ సినిమా ఆడియో విడుదల సందర్భంగా చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'నా జీవితం, నా కుటుంబం తమిళ భాష' అని పేర్కొన్నారు. 'నటుడు శివరాజ్‌కుమార్ మరో రాష్ట్రంలో నివసిస్తున్న నా కుటుంబ సభ్యుడు. అందుకే ఆయన ఈ రోజు ఇక్కడ ఉన్నారు.అందుకే నా ప్రసంగం మొదలుపెట్టేటప్పుడు.. నా జీవితం, నా కుటుంబం తమిళ భాష అని చెప్పా. మీ భాష (కన్నడ) తమిళ నుంచే పుట్టింది. ఆ విధంగా మీరు భాగస్వామి అయ్యారు' అని శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నారు. ధ్వజమెత్తారు.

# జైలర్ 2లో విలన్ టాలీవుడ్ స్టార్ హీరోనా.. మరి బాలయ్య పాత్ర ఏంటి?

వరుస ఫ్లాపులతో సతమతం అవుతున్న సమయంలో జైలర్ చిత్రం రజనీకాంత్‌కి కాస్త ఉపశమనం అందించింది. ఈ చిత్రం బాక్సాఫీస్‌ని షేర్ చేసి సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. ఇప్పుడు ఈ మూవీకి సీక్వెల్‌గా జైలర్ 2 రూపొందుతుంది. దర్శకుడు నెల్సన్ అభిమానుల అంచనాలను దృష్టిలో ఉంచుకొని మరింత ఆసక్తికరంగా రూపొందిస్తున్నారు. రజనీకాంత్ ఇందులో పవర్ ఫుల్ క్యారెక్టర్ చేస్తుండగా, ఆయనతో తలపడే విలన్‌గా నాగార్జున నటించబోతున్నట్టు పలు వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఇప్పటికే 'కూలీ' చిత్రంలో వీరిద్దరూ పోటాపోటీగా ఉండే పాత్రలను పోషిస్తున్నారు.జైలర్2 లో విలన్ పాత్ర కోసం కొన్ని పేర్లు పరిశీలించినా, నెల్సన్ దృష్టి నాగార్జునపైనే ఉంది. కూలీ చిత్రంలో సైమన్‌గా నాగార్జున అదరగొట్టడంతో జైలర్ 2లో నాగార్జుననే విలన్‌గా నటిస్తే బాగుంటుంది అని అనుకుంటున్నాడట. అందుకే ఇటీవల నాగార్జునను కలవడం, కథ, పాత్ర చెప్పడం జరిగిందట. అది నాగార్జునకి కూడా నచ్చడంతో ఆయన సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారని తెలుస్తోంది. 'జైలర్ 2' చిత్రానికి సంబంధించి ఇప్పటికి రెండు షెడ్యూల్స్ పూర్తవగా%ొా% మూడో షెడ్యూల్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లోనే రజనీకాంత్ , నాగార్జున భారీ యాక్షన్ ఎపిసోడ్ చిత్రీకరించనున్నట్టు సమాచారం.

# నిజస్వరూపం బయట పెట్టుకున్నావు

# దీపికా పదుకోన్‌పై సందీప్‌రెడ్డి ఫైర్

అగ్ర కథానాయిక దీపికా పదుకోన్, దర్శకుడు సందీప్ రెడ్డి మధ్య కోల్డ్‌వార్ మరింత ముదిరిపోయింది. ప్రభాస్‌తో సందీప్‌రెడ్డి వంగా తీయబోతున్న 'స్పిరిట్' చిత్రం నుంచి కథానాయికగా దీపికా పదుకోన్‌ను తొలగించిన విషయం తెలిసిందే. ఆమె స్థానంలో 'యానిమల్' ఫేమ్ త్రిప్తి దిమ్రిని హీరోయిన్‌గా ఖరారు చేశారు. 'స్పిరిట్'లో తొలుత దీపికా పదుకోన్‌ను నాయికగా అనుకున్నారు. దర్శకుడు సందీప్‌రెడ్డి ఆమెకు సినిమా కథ మొత్తం చెప్పారట. అయితే షూటింగ్ టైమింగ్స్, రెమ్యునరేషన్ విషయాల్లో దీపికా చేసిన డిమాండ్స్ సందీప్‌రెడ్డికి కోపం తెప్పించాయట. తాను కేవలం 6 గంటలు మాత్రమే పనిచేస్తానని, 30కోట్ల పారితోషికంతో పాటు అదనంగా జీఎస్టీ చెల్లించాలని, తనతో పాటు 20 మంది సిబ్బంది జీతభత్యాలను నిర్మాతలే చెల్లించాలని, వారికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చూసుకోవాలని దీపికా పదుకోన్ డిమాండ్ చేసినట్లు ప్రచారం జరుగుతున్నది.



# లాభసాటి వ్యాపార గ్రౌండింగ్ కు పటిష్ట కార్యాచరణ అమలు

### డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి పాల్గొని, రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను వివరించారు.

# బడుగుల బాంధవుడు ఎన్టీఆర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే బడుగు బలహీనవర్గాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందారని గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాషికంటి రమేష్ అన్నారు. బుధవారం ఎన్టీ రామారావు 102వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు, గ్రామ ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పాషికంటి రమేష్ మాట్లాడుతూ ఎన్టీ రామారావు తన జీవితకాలమంతా పేద ప్రజల కోసమే పనిచేశారని అన్నారు. ఎన్టీ రామారావు ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. పేదల కోసం ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముంద్రాతి శరత్, లాసాని నరసింగరావు పాశికంటి మహేష్ ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి యాదగిరి ప్రతినిధులు పిట్ట నగేష్, కర్రు రాజేందర్, బొల్లం రవి, ల్యాగల బిక్షపతి, పల్లెపాటి రమేష్ రెడ్డి, బొల్లం నరేష్, పిట్ట సుధీర్, కలకోట వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణలో సైనికుల త్యాగం మరువలేనిది

### సైనికులు బతికున్నప్పుడే వారి కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వాలు ఆదుకోవాలి

### సినీ హీరో సుమన్

**కోదాడ అక్షిత ప్రతినిధి**

దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలకట్టలేనిదని సైనికులు బతికుండగానే వారి కుటుంబాన్ని ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకోవాలని సినీ యాక్టర్ సుమన్ అన్నారు ఉగ్రవాదులు భారతదేశ పౌరులపై జరిపిన దాడిని వ్యక్తిగతంగా ఎంతో బాధించిందని సినీ నటుడు సుమన్ అన్నారు బుధవారం కోదాడలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన సినీ నటుడు సుమన్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల నివాసంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు పహల్గాంలో సినిమా షూటింగ్ నిమిత్తం పర్యటిస్తుండగా రహదారి వెంట ఉగ్రవాదులు దాడిలో మరణించిన మృతదేహాలను చూసి చలించానన్నారు దేశం కోసం కుటుంబానికి దూరంగా ఉంటున్న సైనికులకు ప్రభుత్వాలు ఆర్థికంగా అన్ని వసతులు కల్పించాలన్నారు కానీ క్షేత్రస్థాయిలో వారు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు అన్నారు గత ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్రంలో పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేయాలని ఖర్చులన్నీ పెట్టుకుంటామని ఒక పార్టీ ఆఫర్ ఇచ్చినా గాని తిరస్కరించారన్నారు నేటి రాజకీయాలు నా సిద్ధాంతాలకు విరుద్ధంగా ఉండటంతో రాజకీయాలకు దూరంగా ఉంటున్నాను అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పన్నును దుర్వినియోగం చేస్తున్నడంతో పేదరికం తగ్గట్లేదు అన్నారు ఒక్కో అభ్యర్థి రెండు చోట్ల పోటీ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నానని ఎన్నికల్లో స్థానికంగా ఉన్నవారు పోటీ చేయడంతో అక్కడ ప్రజలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు చదువుకున్న యువత ఉద్యోగాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని సూచించారు సినీ నటుడు చిరంజీవి కూతురు నిర్మిస్తున్న షార్ట్ ఫిలిం తో పాటు రెండు తెలుగు చిత్రాలు ఓ తమిళ చిత్రంలో నటిస్తున్నారని తెలిపారు అనంతరం సినీ నటుడు సుమన్ ను సామినేని ప్రమీల శాలువా ఓకే తో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో వీరేపల్లి రాజేష్ వాడపల్లి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుండి నల్గొండ జిల్లాలోకి నకిలీ విత్తనాలు రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేయాలని, నకిలీ విత్తనాలు అమ్మేవారి పై దాడులు నిర్వహించి కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.బయటి ప్రాంతం నుండి ఎట్టి పరిస్థితులలో జిల్లాకు నకిలీ విత్తనాలను రానీయవద్దని ఆమె అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాస్కోర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ..నల్గొండ జిల్లాలో వరి, పత్తితో పాటు ,ఇతర ఉద్యాన పంటలు, వాణిజ్య పంటలు పండించేందుకు ఎక్కువగా అవకాశం ఉందని ,ఈ సంవత్సరం ముందుగానే వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులు పంటలు వేసుకునేందుకు ముందే చర్యలు తీసుకుంటారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని విత్తనాలు అమ్మే వారు రైతులకు కల్తీ విత్తనాలు అమ్మి మోసం చేసే అవకాశం ఉందని, అందువల్ల నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సహాయ సంచాలకులు ,సబ్ ఇన్స్పెక్టర్లు వారివారి పరిధిలో నకిలీ విత్తనాల సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులు నకిలీ విత్తనాల బారినపడకుండా ముందుగానే అవసరమైన అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు.అనుమతి ఉన్న డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొనాలని, లూజ్ విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనవద్దని చెప్పారు. జిల్లాలో 140 మంది గజిటెడ్ అధికారులు వ్యవసాయ శాఖలో పని చేస్తుండగా ,జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి మేరకు మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సో్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి 97 మందిని అదనంగా జిల్లాకు నియమించేందుకు అంగీకరించడం పట్ల ఆమె కృతజ్ఞత తెలిపారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందికి అదనంగా వీరు తోడవుతారని, అందువల్ల నకిలీ విత్తనాలపై గట్టి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రత్యేకించి ఖమ్మం ఇతర ఆంధ్ర ప్రాంతం నుండి నకిలీ విత్తనాలు రావడానికి అవకాశం ఉందని,వీటిపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, అంతేకాక పత్తి,ఉద్యాన విత్తనాలపై దృష్టి పెట్టాలని కోరారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు వ్యవసాయాధికారుల దృష్టికి వచ్చినట్లయితే పోలీస్ సహకారం తీసుకుని వారిని కట్టడి చేయాలని చెప్పారు.రాత్రి సమయాలలో కల్తీ విత్తనాలు అమ్మే వారు బృందాలుగా ఏర్పడి తిరుగుతారని, దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, సరైన సమాచారం పోలీస్ కు అందజేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, నకిలీ విత్తనాల పట్ల కఠినంగా వ్యవహరించాలని కోరారు. నకిలీ విత్తనాలమ్మే వారిపై పి డి యాక్ట్ నమోదు చేస్తామన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ఈ. వ్యవసాయ సీజన్ లో అందుబాటులో ఉన్న విత్తనాలు, తదితర వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, హాజరయ్యారు.

# ఆఫ్రికన్ ప్రతినిధులను ఆకట్టుకున్న భూదాన్ పోచంపల్లి

**భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి :**



సాంస్కృతిక వారసత్వం, ఇక్కత్ చీరల నేతకు ప్రపంచ ప్రసిద్ధి చెందిన భూదాన్ పోచంపల్లి గ్రామ చేనేత పార్క్ ఈసారి ఆఫ్రికన్ డెలిగేట్ మన్ననలు పొందింది. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో5 రోజుల పర్యటన లో భాగంగా బుధవారం ఆఫ్రికా ఖండంలో 15 మధ్య, పచ్చిమ ఆఫ్రికన్ దేశాలకు చెందిన 30 మంది సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్ లు పోచంపల్లి విలేజ్ పార్క్ ను సందర్శించి, స్థానిక సంస్కృతి, కళలతో, మ్యూజిక్ తో మమేకమయ్యారు. ప్రత్యేకమైన ఇక్కత్ చీరల తయారీ విధానాన్ని స్థానిక పార్కులో.పరిశీలించిన అతిథులు, నూలు వడకడం నుంచి రంగులు చొప్పించే క్లిష్టమైన ప్రక్రియలను చూసి ఆశ్చర్యచకితులయ్యారు. "ఒక్క చీరకు వారాలు తీసుకునే శ్రమ, డిజైన్ల సృజనాత్మకతకంటెస్టెంట్ లను మనస్సును హత్తుకుంది. చీరలపై భిన్న డిజైన్లను గమనించిన అతిథులు, కొందరు స్వయంగా రాట్నంతో నూలు వడికే ప్రయత్నం చేశారు.అనంతరం గ్రామంలో చీరల తయారీని పరిశీలించారు. కొంతమంది చీరల షాపింగ్ చేశారు.అనంతరం రామోజీ ఫిలిం సిటీ నీ సందర్శించారు. ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్ ల హైదరాబాద్ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది.

### దక్షిణాఫ్రికాకు ప్రాతినిధ్యం....దక్షిణాది మూలలు







శతాబ్దాలు గడిచిన మూలలు మరువని యోవానీ నాయుడు పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున దక్షిణాఫ్రికా కంటెంట్ క్రియేటర్ యోవానీ నాయుడు యోవానీ నాయుడు అనే యువతి కంటెంట్ క్రియేటర్ గా దక్షిణాఫ్రికా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.భారతదేశ పర్యటన లో భాగంగా హైదరాబాద్ వచ్చారు.పేరులోనే కాదు... ముఖ కవళికల్లో అచ్చు తెలుగుదనం, భారతీయత యువతి తండ్రి తెలుగు వ్యక్తి కాగా తల్లి తమిళనాడు.వారి పూర్వీకులు శతాబ్దాల క్రితం దక్షిణాఫ్రికా వలస వెళ్ళారు. దక్షిణాఫ్రికా దేశంలోని దర్బన్ నివాసి.తాను ఆరో తరానికి ప్రాతినిధ్యం వహిస్తుంది.తెలుగు, తమిళనాడు భాషలు రాకున్నా సంస్కృతి , సంప్రదాలయకు దూరం కాలేదు.కట్టు బొట్టు , సంప్రదాయ దుస్తుల్లో ఉంటూ .... స్థానిక భారతీయ రాలు లాగే కనిపిస్తుంది.నాయుడు సైంటిస్ట్ గా పని చేస్తున్నవెస్టన్ , ట్రెడిషన్ సంగీతాన్ని మేళవిస్తూ మ్యూజిక్, కల్చర్, లాంగ్వేజ్ ను ప్రమోటింగ్ చేస్తుంది. భౌతికంగా భారత్ కు దూరమైన మానసికంగా ఎప్పటికీ దగ్గరగానే ఉన్నామని చెబుతుంది. తల్లిదండ్రులు అందరూ అకౌంటెంట్ లు. వారి ప్రోత్సహం తో 5 సంవత్సరాల నుంచే తనకు సంగీతంపై మక్కువ కలిగిందన్నారు.శ్రేయా ఘోషల్, కె ఎస్ చిత్ర, అనిరుధ్, రహమాన్ లు తనకు ఇష్టమన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

గురువారం, 29 మే 2025 పేజీలు : 8

విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి



వార్త 8లో

## ప్రతి పేదవాడికి
# ఇందిరమ్మ ఇళ్లు

దేవరకొండ నియోజకవర్గంలో రానున్న మూదున్నరేళ్లలో 20 వేల ఇళ్లు కట్టించే బాధ్యత నాది దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ వెల్లడి



వార్త 3లో



## తొలకరి వర్షాలకే పత్తి విత్తనాలు నాటుతున్న కూలీలు

వార్త 8లో



## నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠినచర్యలు తప్పవు

వార్త 8లో


## ఉపాధి హామీ పథకం కూలీలు నిబంధనలు పాటించాలి

పంచాయతీ కార్యదర్శి పూసపాటి నరేష్



వార్త 2లో

## పేదల పెన్నిధి...
# ఎన్టీఆర్



వార్త 2లో



## నూతన ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డి

వార్త 8లో

# పేదల పెన్నిధి... ఎన్టీఆర్

## మిర్యాలగూడలో ఘనంగా మాజీ సీఎం, టీడీపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ జయంతి

**మిర్యాలగూడ, మే 28 అక్షిత ప్రతినిధి :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌమ ఎన్టీ రామారావు 102 జయంతి వేడుకలు బుధవారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పి చైర్మన్ సిడి రవికుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాద్ రావులు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు చేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కె.రామ లింగయ్య యాదవ్, వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ, బిఆర్ ఎస్ నాయకులు జేరిపోతుల రాములుగౌడ్, బిఆర్ఎస్ నేత తిరందాసు విష్ణు, కమ్మ సంఘం ఆధ్వర్యంలో పూనాటి లక్ష్మీనారాయణ, రాము, గంగాధర్, కృష్ణ, దుర్గ, వెంకట్ రత్నంలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మిర్యాలగూడ టిడిపి పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిడిపి పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన శ్రీనివాస్, టిడిపి తెలుగు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంగరాల మట్టయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ హయాంలో బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ఆయన సేవలను కొనియాడారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి కాసుల సత్యం, వేములపల్లి సింగల్ విండో చైర్మన్ జడ





రాములు యాదవ్, మైనారిటీ నాయకులు నసీరోద్దీన్ బాబా, చవల వెంకటేశ్వర్లు, టిఎన్టియుసి రాష్ట్రా నాయకులు ఉప్పలపాటి గోపాలకృష్ణ, రాష్ట్ర వాణిజ్య సెల్ నాయకులు ఏచూరి అనంత రాములు, రాష్ట్ర దళిత విభాగం నాయకులు నూకపంగు కాశయ్య, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మచ్చ సైదులు, పార్లమెంట్ సాంకేతిక విభాగం నాయకులు రావిరాల నాగేందర్, అనుముల సైదులు, పోనుగోటి వెంకిటేశ్వర్రావు, సీనియర్ నాయకులు కస్తూరి సత్యనారాయణ, మేరెడ్డి మాధవరెడ్డి, రూపావత్ రమేష్ నాయక్, దాసోజు కాంతచారి, తెలుగుయువత నాయకులు ఇండ్ల గణేష్ నివాళులర్పించారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని మే 30న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

## సిపిఎం మండల కార్యదర్శి బుగ్గ రాములు

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 30న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం కప్పపహాడ్, ఎలిమినేడు గ్రామాల్లో ఉపాధి పని చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పేదలకు వేసవికాలంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు 4 నుంచి 6 వారాలు పెండింగ్ వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పనిచేసిన వారం పూర్తి కాగానే వెంటనే బిల్లులు ఇవ్వాలన్నారు. కొలతల ప్రకారం బిల్లులు రాకపోవడంతో కూలీలు నష్టపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గడం వల్ల కూలీల జాబ్ కార్డులు, పని దినాలు పెద్ద ఎత్తున తగ్గాయి. రోజు కూలి 307 నిర్ణయించిన కూలీలకు మాత్రం 100 నుంచి 150 కు మించి పడటం లేదు. పనిచేసిన కూలీ డబ్బులు కూడా ఎప్పుడు వస్తాయో తెలియదన్నారు. వారం వారం వేతనాలు చెల్లింపులు లేవు. కొత్త జాబు కార్డులు ఇవ్వడం లేదు. పే స్లిప్పులు ఇవ్వడం లేదు. పని ప్రదేశంలో త్రాగునీరు నీడ కోసం టెంట్, మెడికల్ కిట్టు వంటి కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. పనిముట్లు ఇవ్వడం లేదు. ప్రమాదం జరిగితే ఆదుకునే నాధుడే లేదని తెలిపారు. రోజు కూలి 600 ఇచ్చి 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలి. పట్టణ పేదలకు ఉపాధి పనిని కల్పించాలని ఈ నెల 30న జరిగే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు గణేష్, మండల నాయకులు ప్రభుదాస్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం కూలీలు నిబంధనలు పాటించాలి

## పంచాయతీ కార్యదర్శి పూసపాటి నరేష్

**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి :**


మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలు నిబంధనలు పాటించి పని చేసి ఎక్కువ వేతనం పొందాలని తోపుచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి పూసపాటి నరేష్ సూచించారు. బుధవారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వలసలను నివారించి స్థానికంగా ఏడాది లో 100 రోజులు పనిదినాలు కల్పించి నిర్దేశించిన వేతనం అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఉపాధి హామీ పనులను గ్రామీణ ప్రజలు కరువు పని గా భావించకుండా సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నీకల్ అసిస్టెంట్ సూచించిన లెక్కలప్రకారం పనిచేసి సరైన వేతనం పొందాలన్నారు. గ్రామంలో ఉపాధిహామీ పథకం జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబం పనులకు రావాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పొందుపరచిన నిబంధన పాటించకుండా తను ఇష్టానుసారంగా ఒకరికి బదులు మరొకరు పని చేసినట్లయితే చర్యలు తప్పవని అయన హెచ్చరించారు. నాణ్యత ప్రమాణాలతో నిబంధనలకు అనుగుణంగా పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకురాలు సరిత జయేందర్, నాతోపాటు ఉపాధి హామీ మెట్లు,కూలీలు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్ చీఫ్ వార్డెన్ గా మేడి శ్రీనివాస్

## – సత్కరించిన కుటుంబ సభ్యులు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ఉస్మానియా విశ్వవిద్యాలయం క్యాంపస్ హాస్టల్ కి చీఫ్ వార్డెన్ గా మేడి శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నలు అయిన మేడి వెంకటేష్, రమేష్ మేడి లు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనివాస్ స్వస్థలం నల్లగొండ జిల్లా, చిట్యాల మండలం, వట్టిమర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మేడి లింగయ్య – మారమ్మ లకి మూడవ సంతానం. పెద్ద అన్న వెంకటేష్ (ప్రభుత్వ ఉపాధ్యాయులు), రెండవ అన్న రమేష్ మేడి ( ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏడిఈ) గా విధులు నిర్వహిస్తున్నారు చివరి వారైనా శ్రీనివాస్ చీఫ్ వార్డెన్ గా ఎంపికవ్వడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.



# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు

## దేవరకొండ నియోజకవర్గంలో రానున్న మూదున్నరేళ్లలో 20 వేల ఇళ్లు కట్టించే బాధ్యత నాది

## దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ వెల్లడి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుడిసెలో నివసిస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఇందిరమ్మ ఇళ్లను కట్టించి ఇస్తున్నదని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ తెలిపారు. బుధవారం నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఒక్కరికి ఇండ్లు ఇవ్వలేదని, అలాంటిది తాము ఇచ్చిన వాగ్దానం ప్రకారం లబ్ధిదారులందరికీ ,ముఖ్యంగా అత్యంత పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందలు చొప్పున ఇండ్లు కట్టించి ఇస్తున్నామని, పేదల్లో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, రానివారు అధైర్య పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రం పొందిన లబ్ధిదారులు 30 రోజులలో గృహాల నిర్మాణాన్ని ప్రారంభించాలని, లేనట్లయితే మంజూరు రద్దవుతాయని తెలిపారు. బేస్మెంట్ వరకు వచ్చిన తక్షణమే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో వేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఇల్లు పూర్తయ్యేలోపు దశలవారీగా ఐదు లక్షల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలో వేయడం జరుగుతుందని ,లబ్ధిదారులు అర్ధాటాలకు వెళ్లకుండా ప్రభుత్వం నిర్దేశించిన 400 నుండి 600 చదరపు అడుగుల లో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మండల స్థాయిలో ఇసుక కమిటీ వేయడం జరుగుతుందని ,లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అర్హతలు లేని వారు ఉండరాదని, ఒకవేళ అలాంటి వారు ఉంటే చర్యలు తీసుకుంటామని, ఇండ్లు రాకుండా మిగిలిపోయిన వారు నిరాశ పడాల్సిన అవసరం లేదని, దశలవారీగా వీరికి కూడా ఇద్దరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు .గతంలో దేవరకొండ పట్టణంలో ఇల్లు నిర్మించుకుని రెగ్యులరైజేషన్ కానీ వారికి రెగ్యులరైజ్ చేయాలని ,గ్రామ కంఠం,వక్ఫ్ భూములలో ఇల్లు నిర్మించుకున్న వారందరికీ హక్కు పత్రాలు కల్పించాలని ఆయన జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. మధ్యలో మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సైతం చేపట్టి పూర్తి చేస్తామని శాసన సభ్యులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల జాబితాను పారదర్శకంగా, శాస్త్రీయపద్ధతిలో ,నియమ నిబంధనలకు అనుగుణంగా రూపొందించడం జరిగిందని తెలిపారు. మొదటి విడతన ఇల్లు రాని వారు కంగారు పడాల్సిన అవసరం లేదని మొదటి విడతలో ఇల్లు కట్టుకునేందుకు జాగా ఉన్న వారికి మాత్రమే మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. లబ్ధిదారులు మంజూరు పత్రం పొందిన 30 రోజుల్లో ఇంటి నిర్మించుకోవాలని, లేనట్లయితే రద్దు చేయవలసి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుకను ఉచితంగా ప్రభుత్వమే ఇస్తుందని, ఇందుకు ఆర్ డి ఓ, తహసిల్దార్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాపీని చూపించవలసి ఉంటుందని ,

ఇసుక కొరత ఉత్పన్నం కాకుండా ఇసుకను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దీంతోపాటు ప్రతి మండలంలో ధరల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేస్తామని, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు, తాహసిల్దార్ ,ఇంజనీరింగ్ అధికారులు కమిటీలో సభ్యులుగా ఉంటారని, ఈ కమిటీ ఇందిరమ్మ ఇండ్లకు వాడే సామాగ్రి ధరలు నియంత్రిస్తుందని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం లో 2346 మంజూరు ఉత్తర్వులను బుధవారం ఇస్తున్నట్లు ఆమె వెల్లడించారు. అంతకుముందు జిల్లా గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, విధివిధానాలు, తదితర అంశాలను వెల్లడించారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి , తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను పంపిణీ చేశారు.




# హుజుర్ నగర్ లో హై టెక్ స్టడీ సెంటర్

ప్రారంభించిన సీఐ చలమందరాజు,ఎస్ఐ ముత్తయ్య



**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో భద్రకాళి షాపింగ్ మాల్ కాంప్లెక్స్ పైన నిరుద్యోగుల ఉద్యోగాల ప్రిపరేషన్ కోసం ఏర్పాటుచేసిన ఏసి,నాన్ ఎసి హైటెక్ స్టడీ సెంటర్ ను బుధవారం సీఐ చరమందరాజు,ఎస్ఐ ముత్తయ్య ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్స్ ప్రిపరేషన్ కావడం కోసం ప్రత్యేక వసతులతో హైటెక్ యాజమాన్యం ఏసీ,నాన్ ఏసి,ఇంటర్నెట్ సౌకర్యం,ఉన్న స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఎంతో దూరదృష్టితో ఆలోచించి ప్రభుత్వం ఇచ్చే ఉద్యోగ నోటిఫికేషన్లు కోసం నిరుద్యోగులు కాంపిటేషన్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ కావడానికి దూర ప్రాంతాలకు వెళ్ళకుండా సరైన వసతులతో తక్కువ ఖర్చుతో అన్ని సౌకర్యాలతో స్టడీ సెంటర్లను వినియోగించుకోవాలని కోరారు. పోలీస్ శాఖకు సంబంధించిన నోటిఫికేషన్ వస్తే మేము దగ్గర ఉండి యువతీ యువకులకు ప్రత్యేక ట్రైనర్స్ తో కోచింగ్ ఇప్పిస్తామని,నిరుద్యోగ యువత ఇలాంటి స్టడీ సెంటర్లను సద్వినియోగం పరచుకొని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు,జక్కుల మల్లయ్య,మల్లమ్మ, స్టడీ సెంటర్ యాజమాన్యం లింగస్వామి,నాగరాజు,నరసింహారావు,స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వ్యక్తి మృతి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండల కేంద్రంలోని కొయ్యాడ వెంకటేష్ తండ్రి యాదగిరి అనే వ్యక్తి నిన్న తేదీ 27-05-2025 నాడు రాత్రి అందాజ 10 గంటల సమయంలో తను కిరాయికి ఉంటున్న కొమురవెల్లి లోని చెరువుగట్టు దగ్గరలో ఉన్న గదిలో ఉరివేసుకొని మరణించాడు. తన భార్య కొయ్యడ పద్మ చెప్పిన దాని ప్రకారం తన భర్త గత కొంతకాలంగా మద్యానికి బానిసై తనకు తాగడానికి డబ్బులు ఇవ్వమని వేధించేవాడని అదేవిధంగా రాత్రి మద్యం సేవించి తనతో గొడవ పెట్టుకొని తన గదిలోకి వెళ్లి గడియ పెట్టుకున్నాడు. తను ఎంత పిలిచినా గడియ తీయకపోవడంతో పడుకున్నాడేమో అని భావించి తను బయటనే పడుకున్నది. మరుసటి రోజు ఉదయం అనగా తేదీ 28 5 2025 నాడు సమయం అందాజ 11 గంటలకు గది తలుపు కొట్టగా తన భర్త ఎంతకీ తలుపు తీయకపోవడంతో భయమేసి చుట్టుపక్కల వారి సహాయంతో తలుపు బద్దలు కొట్టగా తన భర్త కొయ్యడ వెంకటేష్ ఉరి వేసుకుని మరణించి ఉన్నాడు. ఇట్టి విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా కొమురవెల్లి ఎస్ఐ రాజు గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది.



# నక్సలైట్ల పేరుతో మాజీ ఎమ్మెల్యే ఇంటి ముందు బెదిరింపు లేఖ

## రూ.50 లక్షలు డిమాండ్ చేసిన ఇద్దరు యువకులను అరెస్ట్

**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

నక్సలైట్ల పేరుతో బెదిరించి రూ.50 లక్షలు డిమాండ్ చేసిన ఇద్దరు యువకులను జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరుడు రవీందర్ గౌడ్ కుమారుడు కూన రాఘవేంద్ర గౌడ్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ కుట్రకు పాల్పడ్డారు. మే 21న మధ్య రాత్రి రాఘవేంద్ర ఇంటి వద్ద తులసి మొక్కను ధ్వంసం చేసి, కారుపై ఎరుపు కండువా కట్టి బెదిరింపు లేఖ పెట్టారు. నక్సలైట్లు పేరుతో ఉన్న ఆ లేఖలో రూ.50 లక్షలు ఇవ్వకపోతే రాఘవేంద్ర ప్రాణాల మీదకు వస్తామని హెచ్చరించారు. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న జీడిమెట్ల పోలీసులు సీసీటీవీల ఆధారంగా నిందితులను గుర్తించారు. బుధవారం హెచ్ఎంటీ గ్రౌండ్ వద్ద ఇద్దరిని పట్టుకున్నారు. అరెస్టైన వారు ఎ-1 యెర్రంశెట్టి రాజు (33), ఎ-2 కందురెల్లి రాజు (24), వీరిద్దరూ గన్నవరం (ఏపీ)కు చెందినవారు. రాజు, బాధితుడి ఇంట్లోనే కిరాయికి ఉంటూ ఈ కుట్ర పన్నినట్టు దర్యాప్తులో వెల్లడైంది. మొదటి బెదిరింపుకు స్పందన రాకపోవడంతో, వారు విజయనగరంలో 13 దేశీ బాంబులు కొనుగోలు చేసి, మళ్లీ బెదిరించేందుకు హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సమయంలో వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి బాంబులు, బెదిరింపు లేఖ, మొబైళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తును %ూాజూ% నరేశ్ రెడ్డి నేతృత్వంలో జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్, డీఐ కనకయ్య, ఎస్సై ప్రేమ్ సాగర్ తదితరులు విజయవంతంగా నిర్వహించారు. బాధితునికి భద్రత కల్పిస్తూ, నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పోలీసుల చొరవను గుర్తించిన ఉన్నతాధికారులు వారిని అభినందించారు.







# మిర్యాలగూడ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా ఎం.నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ మే 28 అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ బుధవారం బాధ్యతలు చేపట్టారు, వెంటనే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. స్పెషల్ ఆఫీసర్ అమిత్ కు మొక్క అందించి శాలువాతో కమిషనర్ ఎండీ.యూసుఫ్, డిఇఇ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, టిపిఎస్ అంజయ్య సత్కరించారు. మున్సిపల్ కార్యాలయ పనితీరు, పరిస్థితి తెలుసుకున్న ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో విధులకు సక్రమంగా రాని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సోమయ్యను రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ కు సరెండర్ చేసినట్టు తెలిపారు. పూర్తి స్థాయిలో పని చేసే టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ను నియమించాలని డైరెక్టర్ ను కోరినట్టు తెలిపారు. అదేవిధంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సుబ్రహ్మణ్యం, నరేందర్, వెంకట్ లను ఎందుకు సస్పెండ్ చేయకూడదని షోకాస్ నోటీస్ ఇచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా కార్యాలయంలో పని చేసే ముగ్గురికి సెక్షన్ లు మార్చినట్టు, మెమో ఇచ్చినట్టు తెలిపారు. సక్రమంగా విధులు నిర్వహించనీ వారిపై కఠినాతి కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం కార్యాలయంలోని అన్ని విభాగాలను తనిఖీ చేశారు. ఎలా పని చేస్తున్నారు, చిత్తశుద్ధి, అంకితభావంతో పని చేయాలని కోరారు.



# అయ్యా మున్సిపల్ కమిషనర్ గా రూ పదో వార్డు డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మున్సిపాలిటీలో పదో వార్డు ప్రజలు మురికి కూపంలో మునుగుతున్నారు. పదో వార్డ్ లో ఉన్న డ్రైనేజీ కాలువ చీర బోయిన అంజయ్య ఇంటికాడ నుండి పాల బిందెల పూలమ్మ ఇంటి వరకు డ్రైనేజీ నిర్మాణం చేయాలని అనేక దఫాలుగా మునిసిపల్ కమిషనర్ గారిని ఈ వార్డు ప్రజలు వినతి పత్రం ద్వారా నిరసన ద్వారా పత్రికా ప్రకటన ద్వారా అనేక దఫాలుగా మునిసిపల్ కమిషనర్ కి చెప్పిన దున్నపోతు మీద వాన పడ్డ చందంగా కూడా లేదు డ్రైనేజీ సరిగా లేక ఆ కాలువ నుండి మురికి నీరు పోక దోమలకు , ఈగలకు నిలయంగా మారి దుర్వాసన వెదజల్లుతూ ఆ ప్రాంత ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఏర్పడింది సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. సిబ్బందిని డ్రైనేజీ షాపు చేయవని పంపిస్తే అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల కాలువలను సరిగా శుభ్రం చేయడం లేదు బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదు దోమల స్ప్రే చేయడం లేదు కానీ ప్రజలను నల్ల బిల్లులు ఇంటి పన్నులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు నల్ల బిల్లులు ఇంటి పన్నుల మీద ఉన్న సోయి మున్సిపాలిటీ అధికారులకు వీధులు బాగు చేయాలన్న ఆలోచన కూడా రాకపోవడం శోచనీయం. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య, పాలె బిందెల పూలమ్మ, చిరబోయిన అంజయ్య, పాల బిందెల నరసమ్మ, కడెం సోమయ్య, పాల బిందెల మంజుల, కడెం లక్ష్మి పాల బిందెల ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మార్వో ను కలిసిన బిజెపి నాయకులు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

బీజేపీ చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు ఆధ్వర్యంలో చేర్యాల మండల తాసిల్దార్ కార్యాలయానికి ఇటీవల బదిలీపై విచ్చేసి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం తహసిల్దార్ దిలీప్ నాయక్ ని బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, నాయకులు కాశెట్టి పాండు, మంచర్ల గోపాల్ రెడ్డి, బర్మా శ్రీనివాస్, కాసుల మల్లేశం, బత్తుల శ్రీనివాస్ ,గర్నేపల్లి వెంకట్ ,ఆకుల దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# వాడపల్లి నివాసానికి సినీ హీరో సుమన్..

### వాడపల్లి మన మధ్యన లేకపోవడం బాధాకరం.

కోదాడ అక్షిత ప్రతినిధి





కోదాడ మాజీ సర్పంచ్ వాడపల్లి వెంకటేశ్వర్లు నివాసానికి ప్రముఖ సినీ హీరో సుమన్ విచ్చేసి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. బుధవారం కోదాడ పట్టణంలోని వారి నివాసంలో వాడపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో వాడపల్లి తో తనకున్న బంధాన్ని గుర్తు చేసుకున్నారు. నిత్యం పేద ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఉండేవాడని తన మిత్రుడు మన మధ్యన లేకపోవడం బాధాకరమని వాడపల్లి సతీమణి రంగమ్మ తో పాటు కుమారుడు వాడపల్లి స్టాలిన్ ను కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. సుమన్ రాక సందర్భంగా వాడపల్లి కుమారుడు స్టాలిన్ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మునగాల వెంకటేశ్వర్లు, మాజీ మండల ఉపాధ్యక్షుడు ఓరుగంటి పాండు, మునగాల శ్రీనివాసరావు, గట్ల శ్రీను, గట్ల కోటేశ్వరరావు, దేవిక, పైడిమర్రి వెంకటనారాయణ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకోన్న సందర్భంగా భారీ స్వాగత ర్యాలీని జయప్రదం చేయండి

### ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ.

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

సూర్యాపేటనియోజకవర్గ కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ జమ్మిగడ్డ సూర్యాపేట నందు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల , నియోజకవర్గ ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహాజన సోషలిస్టు పార్టీ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగమరియు ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగలు మాట్లాడుతూ మహాజన మార్గదర్శి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా సుధీర్ఘ కాలంగా సామాజిక పోరాటం చేసి, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ ల హక్కుల సాధన కోసం సామాజిక న్యాయ పోరాట ఎస్సీ వర్గీకరణ సాధన ఎస్సీ రిజర్వేషన్ల ప్రమోషన్ల రిజర్వేషన్ల కొరకు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు రక్షణకై మహిళల ఆత్మగౌరవ రక్షణకై ఆరోగ్యశ్రీ పథక సాధనకు తెల్ల రేషన్ కార్డుల కోటా పెంపుకై ఇలా మానవ హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి ఫలితాలు సాధించిన చరిత్ర మహాజన మార్గదర్శి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాడి ఈ సమాజానికి అందించినందుకు దేశమే గుర్తించి పద్మశ్రీ అత్యున్నత పౌర పురస్కారం నేడు రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోన్నారు, అవార్డును అందుకుని మంద కృష్ణ మాదిగ పుట్టిన గడ్డ ఓరుగల్లు కనుక ఈనెల 31 న తొలిసారిగా ఓరుగల్లు గడ్డపై అడుగు పెడుతున్న సందర్భంగా వేలాది కార్లతో భారీఊరేగింపుచేయాలన్నారు,అలాగే భారీ సన్మాన సభ కు జిల్లాలో ఉన్న అన్ని మండలం, గ్రామాల నుండి వాహనాలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, మాదిగ ఉద్యోగుల సమైక్య ఎం ఇ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి చింత జాన్ విల్సన్ మాదిగ డివిజన్ అధ్యక్షులు ఎర్ర వీరన్న మాదిగ, ఎం ఎస్ పి నాయకులు బోడశ్రీరాములు మాదిగ, దైద శ్రీనివాసు మాదిగ, ఆత్మకూరు మండలం అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు బొజ్జ వెంకన్న మాదిగ, సూర్యాపేట మండల అధ్యక్షులు తాటిపాముల నవీన్ మాదిగ చివ్వెంల మండలం అధ్యక్షులు కొంగల సతీష్ మాదిగ, కళా నేత జిల్లా నాయకులు గంట బిక్షపతి, మాదిగఎం ఎస్ పి చివ్వెంలా మండల అధ్యక్షులు చెరుకుపల్లి కిరణ్ కుమార్ మాదిగ ఎమ్మెస్పీ నాయకులు పంతం లింగయ్య మాదిగ, మిరియాల చిన్ని మాదిగ పెన్ పహాడ్ మండల అధ్యక్షులు సాంసంగ్ మాదిగ,ఐదవ వార్డు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొండి కత్తి గోపీచంద్ మాదిగ , తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన పంటలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి...!

### -సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య

మరిపెడ అక్షిత ప్రతినిధి:

యాసంగి పంట కు బోనస్ వస్తుందని నమ్మకంతో రైతులు పంటలు పండించారని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన తర్వాత బస్తాలు లేవని, లారీలు రావడం లేదని, నిర్లక్ష్యం చేస్తూ రైతులు మార్కెట్కు తెచ్చిన ధాన్యాన్ని తడిసి ముద్దయిన ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, తడిసిన ప్రతి పంటకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా శిక్షణ తరగతుల్లో భాగంగా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక భార్గవ ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన నాలుగో రోజు జరిగిన కార్యక్రమానికి ఎస్ వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన పంట కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ధాన్యం బస్తాల తడిసి రైతులు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వాలు సకాలంలో పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతుల నష్టపోతున్నారని ఆయన తెలిపారు. అంతేగాక ఈ సంవత్సరం ఇప్పటికే 10 రోజుల ముందు ఋతుపవనాలు ఇప్పటికే వచ్చాయి కానీ ప్రభుత్వం దగ్గర వ్యవసాయ ప్రణాళికలు లేకపోవటం సిగ్గుచేటని ఆయన దుయపట్టారు. 2021 ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయం ప్రణాళికను తయారుచేయడంలో రద్దు చేసిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదేవిధంగా కొనసాగిస్తూ వస్తుందని ఆరోపించారు. రుణ ప్రణాళికలు సైతం ప్రకటించకుండా ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ఎలా ప్రారంభించాలని చూస్తుందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనీసం జీవ ప్రకటించిన కార్మికులు అసంఘటితరంగా కార్మికులు వారు వారి కంపెనీలలో వేతనాలు పెంచుకోవడానికి ఉపయోగపడుతుందని వీరయ్య ప్రభుత్వాలకు గుర్తు చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు ,అసంఘటనగా కార్మికులను, పట్టించుకోవాలని లేకుంటే కార్మిక వర్గం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఈ సమావేశంలో. సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునుగంటి రాజన్న,




సువర్ణపు సోమన్న, ఆకుల రాజు, అలవాల వీరయ్య, కుంట ఉపేందర్, కందనూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి మధుసూదన్, నాయకులు బాణాల రాజన్న, జిన్న లచ్చయ్య, బోడపట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య కందాల రమేష్, గార్ల మండల కార్యదర్శి అలవాల సత్యవతి దొంతు మమత పాల్వాయి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో పోటీలలో నాంపల్లి గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం

## తైక్వాండో విజేతలను అభినందించిన డాక్టర్ కోడి శ్రీనివాసులు




**నాంపల్లి, అక్షిత న్యూస్:**

ఆత్మ రక్షణకు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తైక్వాండో ఎంతగానో దోహదపడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ నెల 25 వ తేదీ ఆదివారం నాడు నల్లగొండలోని సన్ లైట్ తైక్వాండో అకాడమి రవీంద్ర నగర్ నందు నిర్వహించిన నల్లగొండ జిల్లా తైక్వాండో ఛాంపియన్షిప్ -2025 పోటీల్లో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యాసంస్థలలోని విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థుల్లో ఈ. దేవ వర్షిని రెండవ తరగతి ఈ. దేవానంద్ రెండవ తరగతి ఈ. దేవనివాస్ యూకేజీ ముగ్గురు విద్యార్థులు స్వర్ణ పతకాలను ఈ.యశ్వంత్ రజత పతకము ఈ శ్యామల జ్యోతి కాంస్య పతకాలను సాధించారు. వీరిని బుధవారం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ విద్యాసంస్థల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షులు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మెడల్స్ ను సర్టిఫికెట్స్ ను అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలను సాధించి పుట్టిన ఊరుకు చదువుకున్న పాఠశాలకు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి వివిధ వేదికలపై జరిగే కార్యక్రమాలకు విద్యార్థులను పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, తైక్వాండో ట్రైనర్ నాగిల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించడానికి రూ.150 కోట్లు కేటాయించిన మలబార్ గ్రూప్.




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

'వరల్డ్ హంగర్ డే' సందర్భంగా, భారతదేశం మరియు జాంబియా దేశాల్లో ప్రతిరోజూ 70,000 భోజనాలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. మలబార్ 'హంగర్ ఫ్రీ వరల్డ్ పథకంలో భాగంగా 2025-26 సంవత్సరంలో మొత్తం 2.50 కోట్ల భోజనాలు ఉచితంగా అందించాలని నిర్ణయించారు. హంగర్ ఫ్రీ వరల్డ్' పథకం ప్రారంభించినప్పటి నుండి, గత 3 ఏళ్లలో, 25 కోట్ల భోజనాలు నిరుపేదలకు అందించబడ్డాయి. తమ వార్షిక సి.ఎస్.ఆర్ బడ్జెట్లో 60 శాతం నిధులను, నిరుపేదల ఆకలి తీర్చడం మరియు పేదరికాన్ని నిర్మూలించడానికి ఉద్దేశించిన కార్యక్రమాల కోసం మలబార్ గ్రూప్ కేటాయించింది. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మంచి చేయాలనే మలబార్ గ్రూపు నిబద్ధతను బలోపేతం చేస్తుంది. మే 28, 2025: భారతదేశంలోని ప్రముఖ వ్యాపార సంస్థ మరియు మలబార్ గోల్డ్, డైమండ్స్ యొక్క మాతృ సంస్థ అయిన మలబార్ గ్రూప్ తమ సి.ఎస్.ఆర్ కార్యక్రమాల కోసం 2025-26 సంవత్సరానికి గాను రూ.150 కోట్లు కేటాయించింది. ఆరోగ్య సంరక్షణ, విద్య ఆకలి తీర్చడం , పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ మరియు పేదలకు గృహ నిర్మాణం వంటి అంశాల్లో తమ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుంది.2025 మే 28వ తేదీ నాడు న్యూఢిల్లీ, జనపథ్ లోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో జరిగిన ఒక కార్యక్రమంలో, 'వరల్డ్ హంగర్ డే'ని కూడా గుర్తు చేసుకుంటూ, నీతి ఆయోగ్ మాజీ సిఇఒ , జి-20 షెర్పా డాక్టర్ అమితాబ్ కాంత్ మలబార్ గ్రూప్ యొక్క తదుపరి దశ సిఎస్ఆర్ కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్, మలబార్ గ్రూప్ వైస్ చైర్మన్ కె.పి. అబుల్ సలాం: మలబార్ గోల్డ్, డైమండ్స్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఓ. ఆషర్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. 'హంగర్ ఫ్రీ వరల్డ్' పథకం గురించి వ్యాఖ్యానిస్తూ, మలబార్ గ్రూప్ చైర్మన్ శ్రీ ఎం.పి. అహ్మద్ మాట్లాడుతూ, "మలబార్ గ్రూప్, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ అనేది మా సంస్కృతిలో అంతర్భాగం. అంతేకాదు మా సంపాదనలో కొంతభాగాన్ని తిరిగి సమాజానికి ఇవ్వడాన్ని మేము నమ్ముతాము ఇకపై, మే 28వ తేదీని మా వార్షిక సి.ఎస్.ఆర్ దినోత్సవంగా నిర్ణయిస్తున్నాము: స్థిరమైన మరియు ప్రభావవంతమైన చర్యల ద్వారా పేదలకు అండగా నిలబడతామని మా ప్రతిజ్ఞను పునరుద్ఘాటిస్తున్నాము. మేము చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు మా శాశ్వత నిబద్ధతకు ప్రతిబింబం. మా వంతు కృషి మేము చేస్తున్నప్పుడు, ఈ మిషన్లో మరికొన్ని సంస్థలు చేరితే అధిక ప్రభావాన్ని సాధించవచ్చు. ఐక్యరాజ్య సమితి డేటా ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా 295 మిలియన్ల మంది తీవ్రమైన ఆకలితో బాధపడుతున్నారని తెలుస్తోంది. దీనిపై తక్షణ చర్య ఎంతో అవసరం. ఈ ఆవశ్యకతే హంగర్ ఫ్రీ వరల్డ్ పథకం కింద మేము నిర్వహిస్తున్న భోజన పంపిణీ ప్రయత్నాలను నడిపిస్తుంది. ఆహార పంపిణీతో పాటు, సుస్థిరమైన మార్పును సాధించే దిశగా ఉత్పత్తిని పెంచడానికి, ఉద్యోగాలను -సృష్టించడానికి మరియు ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి సమిష్టి ప్రయత్నాలు ఈ సమయంలో ఎంతో అవసరం" అన్నారు.




# కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వమే స్వాదినం చేసుకోవాలి

## భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సీపీఎం



**అక్షిత, తిరుమలగిరి (సాగర్):**

తిరుమలగిరి మండల కమిటీ అధ్వర్యంలో ఈ రోజు యం.ఆర్ ఓ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది మండల కేంద్రంలో కబ్జాలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాలకు మరియు బీసీ బాయ్స్ హాస్టల్ కి మరియు బీసీ బాయ్స్ గురుకుల హాస్టల్ కి కేటాయించాలని ఇప్పుడు ఉన్న కార్యాలయాలు మరియు బీసీ బాయ్స్ హాస్టల్ మరియు బీసీ బాయ్స్ గురుకుల హాస్టల్ కి సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో వుంటున్న పరిస్థితి తిరుమలగిరి కొత్త మండలంగా ఏర్పడి సుమారు 8 సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు సొంత కార్యాలయాలు లేకపోవడం గమనార్హం ప్రభుత్వాలు మారుతున్న పాలకవర్గాలు మారుతున్న అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది,దయచేసి ప్రభుత్వ భూములను తక్షణమే ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని ఈ కార్యాలయాలకు నాంది పలకవలసిందిగా కోరడం జరిగింది, ఈ కారిక్రమమం లో భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం తిరుమలగిరి మండల కమిటీ సభ్యులు జగదీష్,పుల్లన్న,చాంద్పాషా,గోపి,నితిన్ పాల్గొన్నారు....

# నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న వేముల వీరేశం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన కోనూరు మహేష్ మౌనిక దంపతుల కుమార్తెలు సాత్విక, జయశ్రీ, కుమారుడు శివ చరణ్ ల నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి, గంపల రామచంద్ర రెడ్డి, కునూరు సాయికుమార్ గౌడ్, గుత్త నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య యాదవ్, గోదాసు పృథ్వీరాజ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మధ్యపూరి ఐలయ్య, గోగు హరి ప్రసాద్ యాదవ్, కడారి పాపయ్య, గోగు లింగయ్య, గుంతకండ్ల గోవర్ధన్ రెడ్డి, కునూరు రాజు, జేల్లా శ్రీనివాస్, గోగు లక్ష్మణ్, బొడ్డుపల్లి హరిప్రసాద్, గుంజె మల్లేశం, రాపోలు అరవింద్, తదితరులు పాల్గొన్నారు,



# ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు ప్రకారమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

## ధాన్యం వేగంగా తరలించాలి.

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వం నిర్దేశించిన నియమాలప్రకారమేలబ్ధిదా రులుఇందిరమ్మఇండ్లునిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం తిరువ ుూలగిరి మండలం కొక్యతండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను 600 చదరపు అడుగులలో మాత్రమే నిర్మించుకుంటేనే 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంకు అర్హులు అవుతారనితెలిపారు. ఇస్లావత్ యాకమ్మ, ఇస్లావత్ జగన్ లు నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొక్యాతండా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ఇప్పటివరకు ఎన్ని లోడ్లు వెళ్లినాయి ఇంకా ఎన్ని లారీలు అవసరం ఉంటాయి అని నిర్వాహకులని అడగగా ప్రతి రోజు 3 లారీల లోడ్లు పంపుతున్నామని ఇప్పటి వరకు 34 లోడ్ల ద్వారా మొత్తం 11,064క్వింటాల ధాన్యంమిల ్లలకితరలించామనితెలిపారు.ఈరోజు నుండి అదనంగా 3 లారీలను పంపిస్తామని ప్రతి రోజు 6 లారీలు ధాన్యం లోడ్ చేసి మిల్లులకి తరలించాలని కలెక్టర్ నిర్వహకులకి ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఆర్డివో వేణుమాధవ్,సివిల్ సప్లై డి యం ప్రసాద్, ఎంపిడిఓ ప్రసాద్, ఏపీఎం మధు, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి కిరణ్, సెంటర్ ఇంచార్జి సురేందర్, అధికారులుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 102వ జన్మదిన వేడుకలు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలుగు ప్రజల అభిమాన నటుడు, ఆరాధ్య దైవం,యుగ పురుషుడు,తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన విశ్వ విఖ్యాత నట



సార్వభౌమ స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావుని స్మరించుకుంటూ వారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి జేపీ నగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లు అర్పించారు.తర్వాత అభిమానులు కేక్ కటింగ్ వేడుకను ఏర్పాటు చేశారు,కేక్ కట్ వేడుక అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ఆయన 102 వ పుట్టినరోజు సందర్భంగా స్మరించుకుంటూ ఎన్టీఆర్ యువతకు స్ఫూర్తి, అతను ఒక లెజెండరీ వ్యక్తి, 'నందమూరి తారక రామారావు అని అన్నారు. ఎన్టీఆర్ ఈ మాటే ఓ సంచలనం.. రాజకీయాల్లో ప్రభంజనం.. ప్రతి తెలుగువాడి ఆత్మగౌరవం. ప్రజాహిత పాలనకు నిలువెత్తు రూపం బడుగు వర్గాలకి చట్ట సభల్లో ప్రాధాన్యత కల్పించిన ఘనాపాటి, సంక్షేమ పథకాలకు తారకమంత్రం అన్న ఎన్టీఆర్. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఆయన. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా %ొ% ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి అనే సంకల్పమే. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు%ొ% చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా పలువురు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్,రావిపాటి వెంకటేశ్వర్లు,రావిపాటి కోటేశ్వరరావు ,తాండ్ర రాంచందర్ గౌడ్,బండారు శ్రీనివాస్ ముదిరాజ్,వినోద్, తులసి,వంశీ,రావిపాటి శ్రీనివాస్ , రావిపాటి విష్ణు,బలరాం ,రాజు ,వేంకట రమణ,వీర భద్ర రావు,సుబ్బారావు,యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు కృష్ణ,వంశీ, ప్రవీణ్, వినోద్, అశోక్ , శ్రీకాంత్ , చిన్న , రాము , ప్రణీత్, భార్గవ్, నాగ సాయి,రమేష్, కిరణ, శ్రీనివాస్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# దేశభక్తి పెంపొందించేందుకు ఐవీవో చేస్తున్న కృషి అభినందనీయం.

## ప్రముఖ సినీ నటుడు సుమన్ .

**కోదాడ అక్షిత ప్రతినిధి**

ప్రజల్లో దేశభక్తి పెంపొందించేందుకు ఇండియన్ వేటరన్ ఆర్గనైజేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని సింగారం వెళ్లే దారిలో ఐవివో రోడ్డులో ఏర్పాటు చేసిన వంద అడుగుల జాతీయ జెండాను సందర్శించి మాట్లాడారు. ఆర్మీలో దేశ రక్షణలో సేవలందించి పదవి విరమణ అనంతరం విశ్రాంతి తీసుకోకుండా ఐవివో పేరిట ప్రజల్లో దేశభక్తి పెంపొందించేందుకు చేస్తున్న సేవలను వారు కొనియాడారు. అనంతరం పాహల్గంలో మృతి చెందిన భారతీయులకు ఆపరేషన్ సింధూర్ లో మృతి చెందిన సైనికులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐవిఓ సభ్యులు హీరో సుమన్ కు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. హీరో సుమన్ కు ఐ వి ఓ స్టేట్ అడ్వైజర్ కమిటీ మెంబర్ గా రాష్ట్ర అధ్యక్షులు ఉజ్జిని రవీందర్ రావు ఆమోదంతో నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ సామినేని ప్రమీల పిల్లర్ డాక్టర్ మధుసూదన్ రావు, డిసిప్లేన్ కమిటీ చైర్మన్ కే వెంకన్న, యూత్ సెక్రటరీ వెస్ట్ మహాదేవ్, యూత్ వింగ్ సెక్రటరీ ఈస్ట్ నవీన్, జిల్లా కోఆర్డినేటర్ షేక్ రహీం, వాడపల్లి స్టాలిన్, నాగార్జున, నవీన్ తదితరులు పాల్గొన్నారు.





# విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

## సిపిఎం నాయకులు డబ్బికార్ మల్లేష్

**అక్షిత న్యూస్, వేములపల్లి:**

వానకాలం సీజన్ ప్రారంభం కావాడంతో ముందస్తు వర్షాలు పడుతున్నాయని రైతాంగం సాగుకు సిద్ధం అవుతున్నం దున రైతులకు కావలసిన నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించడానికి సిద్ధం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. బుధవారం వేములపల్లి మండలకేంద్రం లోని సిపిఎం పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో రైతులకు అవసరమైన పచ్చిరొట్టె ఎరువు జీలుగు జనుము పిల్లి పెసర లను అందుబాటులో ఉంచాలన్నారు.మెట్ట పంట వేసుకొనే రైతులకు అవసరమైన వేరుశనగ కంది పెసర మినుములు పెసర తదితర విత్తనాలు రైతులకు ప్రభుత్వం సబ్సిడీ మీద ఇచ్చేందుకు అందుబాటులో ఉంచాలని వ్యవసాయశాఖ, ప్రభుత్వ యంత్రాంగం తగిన విధంగా సమాయత్తం కావాలన్నారు. ఇప్పటికే నకిలీ విత్తనాలు వ్యాపారులు మార్కెట్లో తెచ్చినట్టు వార్తలు వస్తున్నాయని, గతంలో నకిలీ ప్రతి విత్తనాలు వేసి రైతులు నష్టపోయారని, ఈ సారి ఇలాంటివి జరగకుండా చూడాలని అయన ఈ సందర్భంగా ప్రభుత్వ, వ్యవసాయ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు రెమడాల పరశురాములు, శీలం చిన్న సైదులు, చల్లబట్ల ప్రణీత్ రెడ్డి వడ్డగాని సైదులు గౌడ్, కోడి రెక్క వెంకన్న,రెమడాల బిక్షం పొదిలి లక్ష్మమ్మ, అనిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బొమ్మగాని ఎల్లయ్య, పెంటమల సుకన్య, వల్లమల్ల ఎల్లయ్య,పొదిల భారీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తొలకరి వర్షాలకే పత్తి విత్తనాలు నాటుతున్న కూలీలు

### రోహిణి కార్తి లోనే ముందస్తు వ్యవసాయ పనులు మొదలుపెట్టిన రైతులు



**అడ్డ గూడూరు, అక్షిత ప్రతినిధి :-**

తొలకరి వర్షాలు మొదలు కావడంతో ఈ సంవత్సరం రైతులు ముందస్తుగానే రోహిణి కార్తిలోనే విత్తనాలు నాటుతున్నారు. మండల లోని అడ్డ గూడూర్, చిర్రగూడూర్, చౌళ్ల రామారం తో పాటు పలు గ్రామాలలో పత్తి విత్తనాలు వితుతున్నారు . వారం రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో ఈసారి ముందస్తుగానే రోహిణి కార్తీ లోనే వాతావరణం చల్లబడడంతో విత్తనాలు నాటుతున్నామని రైతుకు కూలీలు తెలిపారు .

# నకిలీ విత్తనాలు,ఎరువులు అమ్మితే కఠినచర్యలు తప్పవు

### ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలనే రైతులకు అమ్మాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**తిరుమలగిరి/జాజిరెడ్డిగూడెం(అర్వపల్లి),అక్షిత ప్రతినిధి:-**

రైతులకు నకిలీ విత్తనాలు,పురుగుమందులను అమ్మితే చట్టరిత్యా చర్యలు తప్పవని,ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలు,ఎరువులనే అమ్మాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,అదనపు కలెక్టర్ రాంబాబులు విత్తన డీలర్లను హెచ్చరించారు .బుధవారం మండల కేంద్రం అర్వపల్లిలోని మన గ్రోమోర్ సెంటర్,ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఎరువుల దుకాణాన్ని వేర్వేరుగా ఆకస్మికంగా తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానాకాలం సీజన్ సమీపిస్తున్నందున రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించకుండా ముందస్తుగా తనిఖీలు జరిపినట్లు తెలిపారు.నాణ్యమైన విత్తనాలు,ఎరువులను రైతులకు అందించాలని,ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి ఎంఆర్పీ ధరకన్నా ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.వానాకాలం సీజన్ కు సరిపడా విత్తనాలు,ఎరువులను అందుబాటులో ఉంచాలని వ్యవసాయాధికారులకు సూచించారు.

# నూతన ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

జిల్లా పోలీసు అడ్మిన్ అదనపు ఎస్పీగా బాధ్యతలస్వీకరించిన రవీందర్ రెడ్డి . ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ నర్సింహ బదిలీపై వెళ్తున్న అదనపు ఎస్పి నాగేశ్వరరావు ని ఘనంగాసన్మానించినఎస్పీ.సూర్యాపేట జిల్లా పోలీసు అడ్మిన్ అదనపు ఎస్పి గా పనిచేస్తున్న నాగేశ్వరరావు బదిలీ ఆయన విషయం తెలిసినదే. ఆయన స్థానంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి అదనపు ఎస్పి అడ్మిన్ గా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా ఎస్పిని కలిసి పుష్ప గుచ్చం అందించారు.

# ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు ప్రకారమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి.....

### ధాన్యం వేగంగా తరలించాలి.....

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం తిరుమలగిరి మండలం కొక్యతండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను 600 చదరపు అడుగులలో మాత్రమే నిర్మించుకుంటేనే 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంకు అర్హులు అవుతారని తెలిపారు. ఇస్లావత్ యాకమ్మ, ఇస్లావత్ జగన్ లు నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజన్న కొక్యా నాయక్ తండా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ఇప్పటివరకు ఎన్ని లోడ్లు వెళ్లినాయి ఇంకా ఎన్ని లారీలు అవసరం ఉంటాయి. అని నిర్వాహకులని అడగగా ప్రతి రోజు 3 లారీల లోడ్లు పంపుతున్నామని ఇప్పటి వరకు 34 లోడ్ల ద్వారా మొత్తం 11,064 క్వింటాల ధాన్యంమిల్లులకి తరలించామని తెలిపారు.ఈరోజు నుండి అదనంగా 3 లారీలను పంపిస్తామని ప్రతి రోజు 6 లారీలు ధాన్యం లోడ్ చేసి మిల్లులకి తరలించాలని కలెక్టర్ నిర్వహకులకి ఆదేశించారు.తదుపరి తిరుమలగిరి మార్కెట్ యార్డ్ పరిశీలించి ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని త్వరగా ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆర్డీవో వేణుమాధవ్, తిరుమలగిరి ఎమ్మార్వో హరిప్రసాద్, సివిల్ సప్లై డి యం ప్రసాద్, ఎం పి డి ఓ ప్రసాద్, ఏపీఎం మధు, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి కిరణ్, సెంటర్ ఇంచార్జి లక్ష్మణ్ నాయక్, అధికారులు, పాల్గొన్నారు.



